వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, జూలై 11, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఈటలకు 'వై ప్లస్', అర్వింద్‌కు 'వై' కేటగిరీ భద్రత

కేంద్ర హోం శాఖ నిర్ణయం.. రంగంలోకి కేంద్ర బలగాలు

ఎమ్మెల్యే, ఎంపీల నివాసాలు, కార్యాలయాల వద్ద తనిఖీలు

**హైదరాబాద్/మేడ్చల్, జూలై 10:** హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు ఇకపై కేంద్ర బలగాలు భద్రత కల్పించనున్నాయి. ఈటలకు వై ప్లస్, అర్వింద్‌కు - మిగతా 2వ పేజీలో

## కడియం శ్రీహరి పద్మశాలీ ఇంట్లో పుట్టారు!

ఎమ్మెల్సీ కడియం శ్రీహరిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ పొందారు

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య 2 లో

# ఉమ్మడి పౌర స్మృతి బిల్లును వ్యతిరేకిస్తున్నాం

దేశ ప్రజలను విభజించేందుకు బీజేపీ మరో కుట్ర

పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును అడ్డుకుంటాం

భావసారూప్య పార్టీలతో కలిసి దీనిపై పోరాడతాం

ముస్లిం లా బోర్డు ప్రతినిధులతో భేటీలో సీఎం కేసీఆర్



**హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే):** దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి.. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లును వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. యూసీసీ బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరించే ప్రజలు అయోమయానికి లోనవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ ప్రజల అస్థిత్వానికి వారి తర తరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు గొడ్డలిపెట్టుగా మారిన.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ బిల్లును వ్యతిరేకించాలని, తద్వారా దేశ ఐక్యతకు పాటు పడాలని కోరుతూ.. సోమవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సయీఫుల్లా రెహ్మాని ఆధ్వర్యంలో బోర్డు కార్యవర్గం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో సమావేశమైంది. సమావేశంలో ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్, మంత్రులు మహమూద్ అలీ, కేటీఆర్, బోర్డు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలను కుంటున్న యూసీసీ నిర్ణయం దురుద్దేశంతో కూడుకున్నదని స్పష్టమౌతున్నది. దేశంలో ఎన్నో పరిష్కరించాల్సిన సమస్యలు న్నా పట్టించుకోకుండా గత తొమ్మిదేండ్లుగా దేశ ప్రజల అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది బీజేపీ ప్రభుత్వం. దేశంలో పనులేమీ లేనట్టు.. ప్రజలను రెచ్చగొట్టి అనవసరమైన గొడవలు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే యూసీసీ అంటూ మరోసారి విభజన రాజకీయాలకు పాల్పడుతున్నది.

అందుకే బీజేపీ తీసుకోవాలనుకుంటున్న యూసీసీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో వ్యతిరేకిస్తుందని సీఎం స్పష్టం చేశారు. అంతే కాకుండా భావ సారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుపోతూ బిల్లుపై పోరాడుతామని చెప్పారు. ఇందుకు సంబంధించి పార్లమెంటు ఉభయ సభల్లో చేపట్టే కార్యాచరణకు రంగం సిద్ధం చేసుకోవాలని పార్లమెంటరీ పార్టీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వర్ రావులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కాగా, మతాలకు ప్రాంతాలకు అతీతంగా, దేశ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాలని, దేశంలోని గంగ జమునా తహజీబ్‌ను రక్షించేందుకు ముందుకు రావాలని, తమ అభ్యర్థనను అర్థం చేసుకుని, తక్షణమే స్పందిస్తూ.. ఉమ్మడి పౌర స్మృతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించినందుకు దేశ ప్రజలందరి తరఫున, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్‌కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.



# సీతక్క సీఎం!

పీసీసీ చీఫ్ రేవంత్ ఆసక్తికర వ్యాఖ్య.. ఖర్గేను అధ్యక్షుడ్ని చేసింది కాంగ్రెస్సే

పేదలు, దళితులు, ఆదివాసీలకు కాంగ్రెస్‌లోనే విస్తృత అవకాశాలు

కాంగ్రెస్‌ను, నన్ను వేర్వేరుగా చూడొద్దు

అమెరికాలో ఎన్నారైలతో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే సీతక్కకు అభిమానులు

ఒకవేళ ఆమె ముఖ్యమంత్రి అయితే తొలి మహిళ, గిరిజన, మాజీ మావోయిస్టుగా రికార్డు

**హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే):** రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున సీతక్క అలియాస్ దాసరి అనసూయ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా!? తెలంగాణలో ఆ పదవిని చేపట్టబోయే తొలి మహిళగా.. తొలి గిరిజన నాయకురాలిగా ఆమె నిలవనున్నారా!? ఇంకా చెప్పాలంటే, ఒకప్పుడు తుపాకీ పట్టిన మాజీ మావోయిస్టు రాజ్యాధికారాన్ని అంది పుచ్చుకుని చరిత్ర సృష్టిస్తారా!? అంటే.. 'సందర్భం వస్తే.. సీతక్కను ముఖ్యమంత్రిని చేయవచ్చు' అంటూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి! ప్రస్తుతం ఆయన అమెరికా పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న తానా సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా, సోమవారం ఎన్నారైలతో రేవంత్ సమావేశమయ్యారు. పలువురు ఎన్నారైలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా, 'తెలంగాణలో 18 శాతంగా ఉన్న ఎస్సీల నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను సీఎం - మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్ కీలక నేతలూ టచ్‌లో ఉన్నారు 2 లో

ఈ నెలాఖరున ఆ పార్టీ నుంచి చేరికల ప్రవాహం ..

పొంగులేటి వ్యాఖ్యలు.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో భేటీ

20న కొల్లాపూర్‌లో ప్రియాంక సభద.. భారీ ఎత్తున సన్నాహాలు



# సర్కారుపై ముప్పేట దాడి

వైద్యులు, వైద్య సిబ్బంది సిద్ధం.. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ఇప్పటికే డీఎంఈ పరిధిలోని మెడికల్ కాలేజీల డాక్టర్ల భేటీ

వేతనాలు పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంల ధర్నా

నేడో రేపో టీవీవీపీ డాక్టర్ల జేఏసీ భేటీ

**హైదరాబాద్, జూలై 10:** తమ సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణ యించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే అంతర్గ తంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికి - మిగతా 2వ పేజీలో

# 16న 'టిఫిన్ బైఠక్'లు



రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న బీజేపీ

పెండింగ్ ఉన్న చోట బహిరంగ సభల నిర్వహణ

పార్టీ వంద రోజుల ప్రణాళిక.. రాష్ట్ర పదాధికారుల భేటీలో నిర్ణయాలు

**హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే):** అసెంబ్లీ ఎన్నికల నాటికి బలమైన శక్తిగా ఎదిగేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో బీజేపీ సన్నద్ధమవుతోంది. పార్టీ నాయకత్వంతోపాటు కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉండేలా వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. ఈ మేరకు బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు టిఫిన్ బైఠక్ లునిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, ప్రధాన కూడళ్లలో స్థానికులతో సమావేశమై సమస్యలు తెలుసుకుంటారు. బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో ఆరోజున కార్యక్రమం నిర్వహించడం వీలు కాకపోతే మరో రోజు నిర్వహిస్తారు. వచ్చే మూడు, నాలుగు నెలల పాటు టిఫిన్ బైఠక్‌లను కొనసాగించనున్నారు. మరోవైపు, రాష్ట్ర పదాధికారులంతా తమ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 20–25 మంది ప్రముఖులతో భేటీ కావాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించనున్నారు. మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. 31 ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో ఈ నెల్లోనే సభలను నిర్వహించాలని నిర్ణయించారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, రైతులకు రూ.లక్ష రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఎలాంటి కార్యాచరణ అనుసరించాలన్న అంశంపై పదాధికారుల నుంచి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, కిషన్‌రెడ్డి, సహ ఇన్‌చార్జి అర్వింద్ మీనన్ అభిప్రాయాలు తీసుకున్నారు. కాగా, ఆది, సోమవారాల్లో జరిగిన పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు సమీక్షించాయి. మంగళవారం కూడా రాష్ట్ర పదాధికారుల సమావేశం కొనసాగనుంది. దీనికి జాతీయ పదాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు కూడా హాజరవుతారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి - మిగతా 2వ పేజీలో



# పవన్‌కు ఏపీ మహిళా కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, జూలై 10 :** రాష్ట్రంలో మహిళల అదృశ్యానికి మహిళా వలంటీర్లే కారణమని ఏలూరులో సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై ఏపీ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ మేరకు సోమవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పవన్‌పై కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఉరవకొండ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

# పాతబస్తీలో 'మెట్రో'ను ముందుకు తీసుకెళ్లండి

అధికారులకు సీఎం ఆదేశం: మంత్రి కేటీఆర్ ట్వీట్

**హైదరబాద్ సిటీ, జూలై 10:** రాజధాని హైదరాబా ద్‌లోని పాతబస్తీలో మెట్రో ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లాల ని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టేందుకు ఎల్ అండ్ టీ చైర్మన్‌తో మాట్లాడి.. అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ను.. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చేపట్టేందుకు తెలంగాణ ప్రభు త్వం మళ్లీ పట్టాలపైకెక్కిం చిందా లేక ముస్లిం ఓట్లను ఆకట్టుకునేందుకు ఉత్తుత్తి ప్రకటనలు వ్యక్తమవుతున్నాయి.

# ఏ పార్టీ ఎన్ని ట్రిక్కులు చేసినా.. కేసీఆర్‌దే హ్యాట్రిక్ : హరీశ్‌రావు



**జహీరాబాద్:** ఏ పార్టీ ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా.. ముఖ్యమంత్రి కేసీఆర్‌దే హ్యాట్రిక్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రి హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ చెరుకు రైతుల కోసం జహీరాబాద్ గల్లీ నుంచి ఢిల్లీకి పాదయాత్ర చేసిన ఉద్యమకారుడు వసంత్ అని కొనియాడారు. రైతుల కోసం నిస్వార్థంగా ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమం చేశారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తోనే రైతులకు మేలు జరుగుతుందని ఆయన పార్టీలో చేరారన్నారు. కేసీఆర్‌ను చూసి మహారాష్ట్రలో రాజకీయ పార్టీలు గడగడలాడుతున్నాయన్నారు. జహీరాబాద్‌కు చెందిన ముగ్గురు ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరానని, మిగిలిన పార్టీలు బయటి నుంచి నాయకులను తెచ్చుకోవాల్సిందేనన్నారు. 'ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదం దేశం అంతా వినిపిస్తోందన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాకముందు.. ఈ ప్రాంతంలో ఎకరా భూమి రూ.5లక్షలు ఉండేదని, ఇప్పుడు రూ.50లక్షలు అయ్యిందన్నారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతు సంక్షేమ పథకాల వల్లే భూముల రేట్లు పెరిగాయని, ఉమ్మడి రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు సంవత్సరాలు పాలించిన చంద్రబాబే తెలంగాణ భూముల ధరల పెరుగుదల గురించి చెబుతున్నారన్నారు. గతంలో ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో 10 ఎకరాలు వచ్చేదని, కానీ.. కేసీఆర్ పాలనలో - మిగతా 2వ పేజీలో

# రాజయ్యకు శిశుపాలుడి గతే

ఆయన్ను కేసీఆర్ శిక్షిస్తారు.. సీఎం దృష్టికి తీసుకెళ్లా.. మీరు తొందరపడొద్దు అని సీఎం అన్నారు

నా తల్లి బీసీ.. తండ్రి ఎస్సీ, సుప్రీం తీర్పు ప్రకారం నేను ఎస్సీనే

నేను నోరు విప్పితే మీ కుటుంబం ఆత్మహత్య చేసుకుంటది

గెలిచే చాన్స్ ఉన్నవారికేటికెట్: కడియం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10:** స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు మహాభారతంలో శిశుపాలుడికి పట్టిన గతే పడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హెచ్చరించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజయ్యపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2014, 2018 సాధరణ ఎన్నికల్లో పార్టీ నిర్ణయం మేరకు సొంత డబ్బులు పెట్టుకొని మరీ రాజయ్య గెలుపుకోసం కృషి చేశానని పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్సీ అని చూడకుండా తనపై తన కుటుంబ సభ్యులపై ఆయన దాడి చేస్తున్నారని, ఆరోపించారు. రాజయ్య తీరును ఈనెల 8న తాను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని.. "రాజయ్య పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్నారని, మీరు తొందరపడకండి" అని తనకు కేసీఆర్ చెప్పారని పేర్కొన్నారు. రాజయ్య చేష్టలను అధిష్ఠానం గమనిస్తోందని, మహాభారతంలో శిశుపాలుడికి శ్రీ కృష్ణుడు వేసిన శిక్షను రాజయ్యకు కేసీఆర్ వేస్తారని పేర్కొన్నారు. రాజయ్య మరోసారి విమర్శలు చేసినందునే ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే మీడియా ముందుకువచ్చినట్లు చెప్పారు. 'రాజయ్యకు కొంత పరిణతి, సభ్యత, సంస్కారం ఉంటుందని అనుకున్నాను కానీ ఆయన నా తల్లి కులం, నా కులం గురించి మాట్లాడటం దుర్మార్గం. సుప్రీంకోర్టు తీర్పులో తండ్రి కులమే పిల్లలకు వస్తుందని చాలా స్పష్టంగా ఉంది. ఈ కనీస పరిజ్ఞానం లేకపోతే ఎలా? తల్లి అనేది సత్యం, తండ్రి అనేది - 2వ పేజీలో

# కడియం శ్రీహరి పద్మశాలీ ఇంట్లో పుట్టారు!

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10:** ఎమ్మెల్సీ కడియం శ్రీహరిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కడియం 60 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్‌ను అక్రమంగా వాడుకుంటున్నారని, ఆయన అసలు సిసలైన బైండ్ల కాదని ఆరోపించారు. తనది బైండ్ల కులం అని చెప్పుకుంటున్నా, ఆయన పద్మశాలీ అని, బైండ్ల ఇంట పెరిగారని ఆరోపించారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్య మీడియాతో మాట్లాడారు. 'కడియం అమ్మ పద్మశాలీ.. ఆయన పద్మశాలీ కుటుంబంలో పుట్టిన తర్వాత బైండ్లోళ్ల ఇంటికి వచ్చి పెరిగారు. ఆయన అసలు సిసలు బైండ్ల కాదు. అయినా 14 ఏళ్లుగా రిజర్వేషన్ ద్వారా పదవులు అనుభవించి దళితులకు అన్యాయం చేశారు. ఇందుకు కడియంపై మాదిగ దండోరా, మాల మహానాడు వంటి దళిత సంఘాలు చర్చ జరపాలని పిలుపునిస్తున్నా' అని రాజయ్య పేర్కొన్నారు. కడియం చరిత్ర బ్లాక్ మెయిల్ రాజకీయాలు, వైస్రాయి రాజకీయాలేనని రాజయ్య ఆరోపించారు. ఆయన మంత్రిగా ఉన్న 14 ఏళ్లు ఘన్‌పూర్ నియోజకవర్గం దగాపడిందన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే కావాలనే ఉద్దేశంతో చాటుమాటు మీటింగ్‌లు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌ని కలిసి వర్ధన్నపేట నుంచి ఆయన కూతురు కావ్యకు, ఘన్‌పూర్ నుంచి ఆయనకు టికెట్ ఇవ్వాలని అడిగినట్లు తన వద్దకు ఇప్పుడిప్పుడే సాక్ష్యాలు వస్తున్నాయని రాజయ్య ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో మాదిగలను అణగదొక్కాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను, ఎంపీ పసునూరి దయాకర్‌ను రాచిరంపాన పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఉన్న చోట వేలు పెట్టవద్దు అని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పారని, అయినా కడియం తనకు సమాచారమివ్వకుండానే నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగంపల్లి ప్రాజెక్టు పేరు తీసుకువచ్చి కాంట్రాక్టర్ ఇచ్చిన పైసలతో ఇల్లు కట్టుకున్నారని ఆరోపించారు.

# ఈటలకు 'వై ప్లస్', అర్వింద్‌కు 'వై' కేటగిరీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

వై కేటగిరీ భద్రత కల్పించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. ఇద్దరు నేతలకు ప్రమాదం పొంచి ఉన్నందున కేంద్ర బలగాల భద్రతతోపాటు బుల్లెట్ ప్రూఫ్ వాహనం కేంద్ర హోంశాఖ సమకూర్చనుంది. వై ప్లస్ కేటగిరీలో భాగంగా 11 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది నిరంతరం ఈటలకు భద్రత కల్పించనున్నారు. వై కేటగిరీ కింద 8 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది అర్వింద్‌కు భద్రత కల్పిస్తారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల నేపథ్యంలో సీఆర్పీఎఫ్, కేంద్ర నిఘా విభాగం అధికారులు ఈటల, అరవింద్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈటల, అర్వింద్‌కు ఎవరెవరితో ప్రమాదం పొంచి ఉందనే కోణంలో వివరాలు సేకరించారు. ఇళ్లు, కార్యాలయాలతోపాటు పరిసరాల ఫొటోలు, వీడియోలను తీసుకున్నారు. తనకు ప్రాణహాని ఉందని, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తన హత్యకు కుట్ర చేస్తున్నారని గతంలో ఈటల ఆరోపించిన విషయం తెలిసిందే. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు డీజీపీ అంజనీ కుమార్ ఈటల భద్రతను సమీక్షించారు. మేడ్చల్ డీసీపీ సందీప్ గతంలో రెండు రోజులపాటు ఈటల నివాసం, కార్యాలయం వద్ద భద్రతను పరిశీలించి నివేదిక అందజేశారు. కానీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు.. ఎమ్మెల్సీ కవితపై వ్యాఖ్యలను నిరసిస్తూ అర్వింద్ ఇంటిపై గతంలో బీఆర్ఎస్ నేతలు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈటల, అర్వింద్‌కు భద్రత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు సగమే!

**ఫస్ట్ ఇయర్‌లో చేరింది 47 వేల మందే.. ప్రభుత్వ కాలేజీల్లో చేరికకు విముఖత**

**హైదరాబాద్, జూలై 10:** ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. 2023-24కు సంబంధించిన ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా.. అనుకున్న విధంగా అడ్మిషన్లు జరగడం లేదు. ఏటా నమోదయ్యే అడ్మిషన్లతో పోలిస్తే... ఈ సారి సగం మంది కూడా ప్రభుత్వ కాలేజీల్లో చేరలేదు. రాష్ట్రంలో 406 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా, సుమారు లక్షకుపైగా సీట్లు ఉన్నాయి. సాధారణంగానైతే ఏటా 90వేలకు పైగా అడ్మిషన్లు నమోదవుతాయి. కానీ, ఈ ఏడాది ఇప్పటిదాకా 47వేల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ కాలేజీల్లో చేరారు. ఏటా టెన్త్ ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ కాలేజీల్లో పని చేసే లెక్చరర్లు విద్యార్థులను చేర్పించడానికి కృషి చేసేవారు. ముఖ్యంగా కాంట్రాక్టు లెక్చరర్లు ఈ విషయంలో చొరవ తీసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చచెప్పి ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించేవారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే తమ ఉద్యోగాలకు భద్రత ఉంటుందన్న ఉద్దేశంతో వారు ఆసక్తి చూపేవారు. ఉన్నతాధికారులు కూడా ఆ మేరకు ప్రోత్సహించే వారు. కానీ, ఇటీవల కాంట్రాక్టు లెక్చరర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో అడ్మిషన్లపై వారు ఆసక్తి చూపలేదన్న వాదన వినిపిస్తోంది. దీనికితోడు ఇంటర్మీడియట్ బోర్డుకు రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం నవీన్‌మిత్తల్ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ.. ఆయనపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. దీంతో ఇంటర్‌బోర్డు పనితీరును పర్యవేక్షించే సమయం లభించడం లేదు. కొత్త అడ్మిషన్లు, విద్యా బోధన వంటి అంశాలపై ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సారి కూడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం గమనార్హం. ఈ కారణాల వల్లే అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న చర్చ జరుగుతోంది.

# 16న 'టిఫిన్ బైఠక్'లు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈ సమావేశంలో నిరసన కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు. కాగా, ఎంపీ బండి సంజయ్.. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం వారాణసీ బయలుదేరి వెళ్లారు. మంగళవారం.. బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

# మంత్రి మల్లారెడ్డికి మళ్లీ నిరసన సెగ

**సీసీ రోడ్డు శంకుస్థాపనను అడ్డుకున్న కాచవాని సింగారం గ్రామస్థులు**

**శంకుస్థాపన చేయకుండానే వెళ్లిపోయిన మంత్రి**

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 10:** మంత్రి మల్లారెడ్డికి మరోసారి నిరసన సెగ తగిలింది. బీసీ కమ్యూనిటీ భవనం నిర్మించాల్సిన స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణం ఎలా చేపడతారంటూ మంత్రిని కాచవాని సింగారం గ్రామస్తులు నిలదీశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో సోమవారం రూ.1.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి మల్లారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఉప సర్పంచ్ చెట్టిపల్లి గీత, వార్డు సభ్యులు రాయబండి నవీన్, బండిరాళ్ల శ్యామ్‌తోపాటు కొందరు మహిళలు అడ్డుకున్నారు. పంచాయతీ పరిధిలోని రెండో వార్డులో ఎలాంటి తీర్మానాలు లేకుండా పాత గ్రామపంచాయతీ, మహిళా సంఘం భవనంతోపాటు ప్రజావేదికను కూల్చివేశారు. వాటి స్థానంలో బీసీ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చినా పనులు కాలేదు. ఈ నేపథ్యంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి మంత్రి రావడంతో ఆయనను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో అసహనానికి గురైన మంత్రి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# సీతక్క సీఎం!

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థిగా ఫోకస్ చేస్తున్నారు. మరి, 12 శాతంగా ఉన్న ఎస్టీల నుంచి సీతక్కను ఉప ముఖ్యమంత్రిగాఫోకస్ చేస్తారా!?' అని సమావేశంలో ఓ ఎన్నారై ప్రశ్నించారు. దానికి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "మీరు కాంగ్రెస్ పార్టీ బిగ్ పిక్చర్ చూడట్లేదు. 53 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షునిగా పార్టీ చేసింది. దేశంలో నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. వాటిలో మూడుచోట్ల ముఖ్యమంత్రులు ఓబీసీలే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల పక్షాన పార్టీ ఒక స్పష్టమైన విధానంతో ముందుకు పోతోంది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయాన్ని ఎన్నికలకు ముందు ప్రకటించడం కాంగ్రెస్ సంప్రదాయం కాదు. అయినా.. ఎన్నారైలు ఇచ్చిన సూచనపై పార్టీలో అంతర్గతంగా చర్చించుకుంటాం. మీరు సీతక్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారా!? అని అడిగారు కదా? ఆ సందర్భం వస్తే అక్కను సీఎంగా కూడా చేయవచ్చు" అని వ్యాఖ్యానించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ఒక పాలసీతో ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తులో వారికి విస్తృత అవకాశాలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టుబీ రాజధానిగా అమరావతి నిర్మాణానికి కాంగ్రెస్ చొరవ తీసుకుందని, ఆ రెండిటినీ పూర్తి చేయడం పార్టీ సిద్ధాంతమని తెలిపారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి తమకు సహకరించాలని ఎన్నారైలకు విజ్ఞప్తి చేశారు. తనను, కాంగ్రెస్ పార్టీని వేర్వేరుగా చూడడం సరికాదని, తెలంగాణలో కాంగ్రెస్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ అంటే కాంగ్రెస్ అని చెప్పారు.

### సీతక్కను అదృష్టం వరించేనా!?

కాంగ్రెస్ అంటేనే ముఖ్యమంత్రి అభ్యర్థుల పార్టీ! పార్టీ అధికారంలోకి వస్తుందా!? రాదా!? అన్నదానితో సంబంధం లేకుండా ముఖ్యమంత్రి పదవి కోసం ఆ పార్టీలో పోటీ పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో, రేవంత్ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తాజాగా మరో ముఖ్యమంత్రి అభ్యర్థిని తెరపైకి తీసుకొచ్చారు. కానీ, ఇక్కడ సీతక్క పరిస్థితి వేరు. ఆమెకు గిరిజనుల్లోనే కాదు.. యువతలో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. నిరాడంబరంగా ఉండే ఆమె రాజకీయ నాయకుల్లోనే ప్రత్యేకంగా ఉంటారు. వరదలు ముంచెత్తినా కాళ్లకు చెప్పుల్లేకుండా కొండ కోనల్లో ఉండే గిరిజనులకు ఆహార పదార్థాలు అందించే ఆమె వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. అందుకే, పార్టీలకతీతంగా సీతక్కపై సానుకూల వైఖరి ఉంటూ ఉంటుంది. దీనికితోడు, అటు రాజకీయంగానే కాదు.. వ్యూహాత్మకంగానూ రేవంత్ వ్యాఖ్య ప్రాధాన్యం సంతరించుకుంది. దళితులు సంప్రదాయబద్ధంగా కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. దాంతో, గిరిజనులను ఆకట్టుకోవాలని బీజేపీ పావులు కదిపింది. పోడు పట్టాల పంపిణీ, వాటికి రైతు బంధుతో వారి ఓట్లు తమకేనన్న అంచనాతో బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో, అవకాశం వస్తే, సీతక్క ముఖ్యమంత్రి అనడం ద్వారా గిరిజనుల్లో కాంగ్రెస్ స్థానాన్ని రేవంత్ సుస్థిరం చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేనా, సీతక్కను సీఎంను చేస్తే.. తెలంగాణలో తొలి మహిళగా, తొలి గిరిజన నేతగా, తొలి మాజీ మావోయిస్టుగానూ ఆమె చరిత్ర సృష్టించే అవకాశం ఉందని, ఇది దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి కూడా భారీ మైలేజీ ఇస్తుందని విశ్లేషిస్తున్నారు. అటు గిరిజనులనే కాకుండా ఇటు మహిళలను కూడా ఆకట్టుకునే ఎత్తుగడగా అభివర్ణిస్తున్నారు.

# బీఆర్ఎస్ కీలక నేతలూ టచ్‌లో ఉన్నారు

**హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే):** అధికార బీఆర్ఎస్ పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న నేతలూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికల ప్రవాహం ఈ నెలాఖరున ప్రారంభం కానుందన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను సోమవారం ఆయన నివాసంలో శ్రీనివాసరెడ్డి కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తామిద్దరం జిల్లా రాజకీయాల గురించి సాధారణ చర్చ జరిపామన్నారు. తనకుగాని, భట్టి విక్రమార్క, పార్టీ ఇతర నేతలకుగానీ వ్యక్తిగత అజెండాలు ఏమీ లేవని, ఈ రాష్ట్రానికి పట్టిన శని.. కేసీఆర్‌ను ఇంటికి పంపించడమే అందరి అజెండా అన్నారు. ఆయన్ను గద్దె దించడం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని ప్రజలు అనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తాను ఏపీసీఎంవోకి వెళ్లిన మాట వాస్తవమేనని, అయితే తాను జగన్‌ను కలవలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తనకు నాలుగైదు రాష్ట్రాల్లో వ్యాపారాలు ఉన్నాయని, ఏపీలోనూ వర్క్స్ ఉన్నాయన్నారు. ఆ పనులకు సంబంధించి ఏపీ సీఎంవోలో ఉన్న సీనియర్ అధికారులతో సమావేశం ఉండి వెళ్లానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్టీపీ అధినేత్రి షర్మిల చేరికకు సంబంధించిన చర్చలు తన దృష్టికి రాలేదన్నారు. దానికి పీసీసీ, సీఎల్పీ, అధిష్ఠానం ఉందన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ పాదయాత్ర పూర్తయి విశ్రాంతి తీసుకుంటున్న తనను మర్యాద పూర్వకంగా కలిసేందుకు శ్రీనివాసరెడ్డి వచ్చారని, ఖమ్మం జిల్లా రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు, పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలి.. అన్నదానిపై మాట్లాడుకున్నామన్నారు. ఆదివారం భట్టి విక్రమార్క నివాసానికి వచ్చిన మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు.. ఈ నెల 20న కొల్లాపూర్‌లో జరగనున్న సభకు ఆయన్ను ఆహ్వానించారు. ఆ సభలో జూపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సంగతి తెలిసిందే. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి గాంధీభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సభను ఖమ్మం సభకంటే విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు బీఆర్ఎస్, బీజేపీలను నమ్మబోరని, రాష్ట్రంలో వంద సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్ సభలో మాజీమంత్రి జూపల్లి కృష్ణారావుతో సహా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఆయన తనయుడు డెంటల్ కౌన్సిల్ ఛైర్మన్ కూచకుళ్ల రాజేషరెడ్డితో సహా వనపర్తి, గద్వాల, అలంపూర్, మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్త నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకొనేలా ప్రణాళికను రూపొందించారు. బీజేపీలోని ఇద్దరు ప్రధాన నేతలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేలా మంతనాలు జరుపుతున్నారు.

**రాహుల్‌పై అణచివేతకు నిరసనగా రేపు గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీ అణచివేత వైఖరిని నిరసిస్తూ ఈ నెల 12న గాంధీభవన్‌లోని గాంధీ విగ్రహం ముందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు మల్లు రవి వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ దీక్ష జరగనుందని, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# సర్కారుపై ముప్పేట దాడి

సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా వైద్య విద్య సంచాలకులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని అధ్యాపకులు, వైద్యులు సర్కారు తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు ఇంతవరకు ఎటువంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టలేదు. మంత్రి హామీతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని భావించారు. అయితే నెలలు గడుస్తున్నా సమస్యలకు పరిష్కారం దొరకకపోవడంతో కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల దగ్గర్నుంచి అడిషనల్ డీఎంఈ స్థాయి అధికారుల వరకు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. బోధనా వైద్యుల ప్రధాన సమస్యలైన సాధారణ బదిలీలు, పీఆర్సీ బకాయిలు, పదోన్నతులపై చర్చించారు. డీఎంఈ, అకడమిక్ డీఎంఈ పోస్టులను సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సర్కారుకు వారం గడువిచ్చారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకుంటే 500 మంది వైద్యులతో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

### పదోన్నతులు లేని టీవీవీపీ వైద్యులు

తెలంగాణ వైద్య విధాన పరిషత్(టీవీవీపీ) వైద్యుల సమస్య ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. ప్రస్తుతం టీవీవీపీ పరిధిలో 164 ఆస్పత్రులు ఉన్నాయి. ఇందులో ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం వైద్యులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇంతవరకు కమిషనర్‌తో పాటు ఏ పోస్టునూ సర్కారు మంజూరు చేయలేదు. టీవీవీపీకి సంబం?ధం లేని వ్యక్తులను ఏళ్ల తరబడి ఇన్‌చార్జి కమిషనర్ల పేరుతో కొనసాగించింది. మంత్రి హరీశ్‌రావు వైద్య శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత టీవీవీపీకి చెందిన డాక్టర్ అజయ్‌కుమార్‌ను ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమించారు. కానీ, మిగిలిన సమస్యలన్నీ అలాగే ఉండిపోయాయి. ముఖ్యంగా డీసీహెచ్‌ఎస పోస్టులిచ్చి పదోన్నతులతో వాటిని భర్తీ చేయాలి. వీవీపీ కమిషనర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జాయింట్ కమిషనర్ పోస్టులను క్రియేట్ చేయాలి. వీటిని రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇంతవరకు క్రియేట్ చేయలేదు. ఈ ఫైల్ టీవీవీపీ కార్యాలయం, హెల్త్ సెక్రటరీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పేషీల మధ్య గత ఏడాది నుంచి చక్కర్లు కొడుతోందే తప్ప ఫలితం కనిపించడం లేదు. మరోవైపు ఆగస్టు 31తో ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్యానెల్ ఇయర్ పూర్తవుతుంది. ఈలోగా పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు ఇవ్వాలి. లేని పక్షంలో మరో ఏడాది ఆగాల్సిందే. ప్రభుత్వం, వైద్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు పదోన్నతులు దక్కడం అనుమానమేనని జిల్లాల్లో పనిచేస్తున్న ఓ సీనియర్ వైద్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే పదోన్నతులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని వైద్య మంత్రి, ఆ శాఖ కార్యదర్శిని కూడా కలిసి టీవీవీపీ డాక్టర్ల యూనియన్ జేఏసీ వినతి పత్రాలు అందించింది. అయినప్పటికీ ఎటువంటి మార్పు కనిపించ లేదని యూనియన్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సోమవారం జేఏసీ నేతలు టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్‌ను కలిసి.. సమస్యల్ని ఏకరువు పెట్టారు. ఒకటి రెండు రోజుల్లో జేఏసీ సమావేశమై తదుపరి కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించింది.

### సెకండ్ ఏఎన్ఎంల ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు సోమవారం కోఠీలోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. పోలీసులు వారి ప్రయత్నాన్ని నిలువరించారు. 2008-10 మధ్య కాలంలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీరిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్నారు. వీరితో పాటే 736 మంది మేల్ ఏఎన్ఎంలు కూడా చేరారు. ఆ తర్వాత మేల్ ఏఎన్ఎంలను మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల కింద మార్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న వారందర్నీ సర్కారు రెగ్యులరైజ్ చేసింది. వారితో పాటే చేరిన తమను మాత్రం రెగ్యులరైజ్ ఎందుకు చేయడం లేదని సెకండ్ ఏఎన్ఎంలు ప్రశ్నిస్తున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేసే కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేసేందుకు నిబంధనలు అంగీకరించవు. ఆ కారణంతోనే సర్కారు వీరి సర్వీసును పర్మినెంట్ చేయలేదు. మేల్ ఏఎన్ఎంలకు రూ.40వేల జీతం ఇస్తుండగా, వీరికి మాత్రం రూ.27వేలే చెల్లిస్తున్నారు.

# ఏ పార్టీ ఎన్ని ట్రిక్కులు చేసినా.. కేసీఆర్‌దే హ్యాట్రిక్ : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాలు వస్తోంది అని చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. విద్యా, వైద్యం, ఉద్యోగాలు, ఐటీ, పరిశ్రమలు ఇలా అన్నీ రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం పోలీస్ స్టేషన్ ఎదుట లైన్లు, నీళ్ల కోసం నల్లా ఎదుట లైన్లు ఉండేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పోయింది కాబట్టే.. ఈ సమస్యలు పోయాయన్నారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలో 9ఏళ్లలో జరిగిందన్నారు. బీఆర్ఎస్ లక్ష్యం లక్ష్యం తెలంగాణ అభివృద్ధి అని, ఇతర పార్టీల లక్ష్యం రాజకీయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదికి పది స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ సింగూర్ జలాలు మెదక్ జిల్లాకే అని ఎన్నికల హామీ ఇచ్చాయని.. గెలిచాక హామీని మర్చిపోయారని.. కేసీఆర్ సింగూర్ నీటిని ఉమ్మడి మెదక్ జిల్లాకే ఇచ్చారన్నారు.

# పోలీస్ రిక్రూట్‌మెంట్లో జీవో 46ను రద్దు చేయాలి

**53 శాతం పోస్టులు నగర పరిధిలోనే.. : టీపీసీసీ**

**హైదరాబాద్, జూలై 10:** పోలీస్ రిక్రూట్‌మెంట్లో రాష్ట్రస్థాయి పోస్టులకు సంబంధించిన జీవో 46ను రద్దు చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జీవో వివరంగా లేదని, ఇందులో రాష్ట్రస్థాయి పోస్టులను జిల్లా స్థాయి పోస్టులుగా చేయడం దురదృష్టకరమన్నారు. టీఎస్ఎస్‌పీ, కమ్యూనికేషన్ కానిస్టేబుల్ పోస్టులను రాష్ట్రస్థాయి పోస్టులుగానే భర్తీ చేయాలన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోకే 53 శాతం పోస్టులు వెళ్లడం దారుణమని, దీనివల్ల మిగిలిన జిల్లాల అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# రాజయ్యకు శిశుపాలుడి గతే

(మొదటి పేజీ తరువాయి)

అపోహ అని రాజయ్య దుర్మార్గంగా మాట్లాడారు. ఆయనకు కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. ఆయన తీరు సమాజంలోని ప్రతి ఒక్కరి పుట్టుకను ప్రశ్నించేలా ఉంది. ప్రతి తల్లిని అనుమానించేలా, అవమానించేలా ఉంది.. కుటుంబ వ్యవస్థనే అవమానపరిచేలా మాట్లాడిన రాజయ్య ముక్కునేలకు రాసి బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలి. అవును నా తల్లి బీసీ, నా తండ్రి ఎస్సీ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తండ్రి కులమే నాకు వర్తిస్తుంది.. నా బిడ్డకు నా కులమే వర్తిస్తుంది. నా బిడ్డకు పుట్టే పిల్లలకు ఆమె భర్త కులం వర్తిస్తుంది.' అని కడియం చెప్పారు.

**రాజయ్య కాలంలోనే అత్యధిక ఎన్‌కౌంటర్లు:** దేవాదుల సృష్టికర్త కాదు ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని తనను ఉద్దేశించి రాజయ్య మాట్లాడుతున్నారని, తాను 1994 నుంచి 2004 వరకు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశానని, 1994కు ముందు రాష్ట్రంలో ఎన్‌కౌంటర్లు లేవా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యధికంగా ఎన్‌కౌంటర్లు 2004 నుంచి 2014 మధ్య కాలంలో అయ్యాయన్నారు. వైఎస కాలంలో మావోయిస్టులను చర్చల పేరుతో పిలిచి ఎన్‌కౌంటర్లు చేశారని, ఆనాడు జరిగిన ఎన్‌కౌంటర్లకు రాజయ్య బాధ్యత వహిస్తే తాను కూడా బాధ్యత వహిస్తానని తేల్చి చెప్పారు. తనకు ఇతర దేశాల్లో, పట్టణాల్లో ఆస్తులు ఉన్నాయని రాజయ్య ఆరోపిస్తున్నారని, వాటికి సంబంధించిన సమాచారాన్ని తీసుకువస్తే వాటిని ఘన్‌పూర్ దళితులకు రాసిస్తానని స్పష్టం చేశారు. వారం రోజుల్లో ఆస్తుల విషయమై ఆధారాలతో రాకపోతే మళ్లీ తాను మీడియా ముందుకు వస్తానని చెప్పారు.

**అభివృద్ధి చేయలేదనడం హాస్యాస్పదం:** తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదనడం హాస్యాస్పదమని, దేవాదుల రిజర్వాయర్ నిర్మించానని, 113కేవీ సబ్‌స్టేషన్, సోషల్ వెల్ఫేర్ గురుకులాలు, రాఘవాపూర్, మీదికొండ గ్రామాల్లో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు కట్టించానని, ఇలా చెప్పుకుంటు పోతే అనేకం ఉన్నాయని అన్నారు. ఏ గ్రామంలో కడియం శ్రీహరి చేసిన పనులు లేవో చెప్పాలని సవాల్ చేశారు. తాను ఏ సమావేశాలకు హాజరు కావడం లేదని రాజయ్య అంటున్నారని, ఆయన పిలిస్తే కదా వెళ్లేది? అని ప్రశ్నించారు. తనను పిలిస్తే సోడషపల్లి సభలో ఏం జరిగిందో తేలిపోయిందన్నారు. 30 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో పనులు, పథకాల పేరుతో తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే తాను పోటీలోనే ఉండనని శపథం చేశారు. ఘన్‌పూర్ ప్రజలు నియోజకవర్గం పేరు, ఎమ్మెల్యే పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నారని ఎద్దేవా చేశారు. దళితుల గురించి ప్రేమగా మాట్లాడుతున్న రాజయ్య దళితులకు బీఫామ్స్ అమ్ముకోలేదా, పదవులు అమ్ముకోలేదా, దళితబంధు పేరుమీద వందలాది మంది నుంచి డబ్బులు వసూలు చేయలేదా, వారు పుస్తెలు అమ్ముకొని నీకు డబ్బులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి : ఎం చందర్రావు




హుజూర్‌నగర్ జులై 10 (వాయిస్ టుడే): విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 12 న వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల , ఇంటర్ కళాశాల బంద్ కు పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్ నగర్ లోని ప్రభుత్వం కాలేజీలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగిందని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేటు, కార్పోరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది .లక్షల రూపాయల ఫీజులు దోపిడీ పై ప్రైవేటు ,కార్పోరేట్ పాఠశాల లో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది . విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ ఇవ్వాల్సి ఉండగా , 150 రూపాయలు ఉన్న బస్సు పాస్ చార్జీలను 400 పెంచడం వల్ల విద్యార్థులకు పెనుబారంగా మారింది. దీనివల్ల అనేక పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని చదువును మధ్యలోనే వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు ఇచ్చి ప్రతి గ్రామానికి విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము,

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠ్యపుస్తకాలను ,యూనిఫాం లను తక్షణమే అందించాలని మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చూసి తక్షణమే 7000 కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల అన్నిటికీ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని వర్తింపజేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసి, పర్యవేక్షణ అధికారులైన డీఈవో, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.

పాఠశాలల అభివృద్ధి మౌలిక వసతుల కల్పన నియామకాల బడ్జెట్లో సంబంధించి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని గుర్తు చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రైవేటు ,కార్పోరేట్ ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతులు లేకుండా నడిపిస్తున్నటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని ,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు, డిఈఓ, డిప్యూటీ డీ ఈ ఓ ,ఎం ఈ ఓ పోస్టులను భర్తీ చేసి ,విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు ఇచ్చి, హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్ నాగేష్ నాగరాజు చిన్నబాబు గోపి మహేష్ సంతోష్ శీను తదితరులు పాల్గొన్నారు.




## బి ఆర్ఎస్ పార్టీ లోకి భారీగా వలసలు

### కాంగ్రెస్ బిజెపి ఎంఐఎం పార్టీల నుండి 500 మంది చేరిక..!

గోదావరిఖని, జూన్ 10 (వాయిస్ టుడే న్యూస్) ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్ లో రామగుండం కార్పోరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలు గౌసియా శమీమ్ సాలెహ అఫ్రీన్ మహ్మదా మైనునా రహమాత్ బిల్కిస్ నైమా జాకీయా సుజాతా మానస ఆఫ్సారి సపియా రిజవాన భద్రునా ఆకెనపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు సంఘ నాయకులు అయులవేని సంతోష్ రాయుళ్ల సాగర్ జిట్టవెన లక్ష్మన్ ఉత్తెం పోశయ్య ఎంఐఎం కార్పోరేషన్ అధ్యక్షుడు హాజ్ ఆలీ దినబంధు స్వంచ్చంద సంఘ బాధ్యుడు పాషా ఎన్టీపీసీ మజీద్ కమిటి మత పెద్ద సైపుల్లఖాన్ తో పాటు 500 మంది బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదవాడి సంక్షేమంపై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టిసారించి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి పేద వారికి అండగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఆసరా పింఛన్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇలాంటి పథకాలను అమలు చేస్తూ వారికి కొండంత అండగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో అంతర్గాం జడ్పీటీసి అముల నారాయణ కార్పొరేటర్ ఇంజపురి పులిందర్ దాతు శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు తస్నీం భాను రఫిక్ సర్పంచ్ లు ధరని రాజేష్ మెరుగు పోశం ఎంపిటిసి మస్కం శ్రీనివాస్ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు, పట్టణ మండల అధ్యక్షులు, నాయకులు తోడేటి శంకర్ గౌడ్ తిరుపతి నాయక్ జహిద్ పాషా నారాయణదాసు మారుతీ జె.వి రాజు సిరాజుద్దీన్ హాఫీజ్ మీర్ ఫయాజ్ అలీ మెండె రమేష్ ఆర్శనపల్లి శ్రీనివాస్ రామన్న అతరోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ఉధృతం చేస్తాం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు : శీలం శ్రీను

హుజూర్‌నగర్ జులై 10 (వాయిస్ టుడే): ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మెను విరమించే దేలేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్ అన్నారు. ఐదోవ రోజు సమ్మె శిభిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం వీధులన్ని పరిశుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకీరి చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినేంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుకోవడం సరైంది కాదని అన్నారు. జివో 60 ప్రకారం పెంచిన జీతాలను అమలు చేయాలని అన్నారు.మల్టీ పరపస్ విధానంతో సిబ్బంది పనిచేయలేక పోతున్నారని వారు వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎస్.కె, హసన్ మియా, వెంకట్ రెడ్డి వీరస్వామి ,మరియమ్మ, కొప్పుల, వీరారెడ్డి ,లాజర్,, కనకయ్య, మట్టయ్య ,మేరమ్మ, రవి ,సునీల్ ,సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు ఆర్, సైదులు, రంగారెడ్డి ,పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు ,రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి ,నాగరాజు, నాగరాజు ,రామారావు, వినోద్, వెంకన్న ,వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాంతయ్య ,నాగేశ్వరావు, భూపాల్ ,గోపులు, అంజి, ప్రసాద్, కొండలు, ఎల్లమ్మ ,రత్నం, రాములు ,ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కాంటాక్ట్ సెర్చ్, బైక్స్ 55 ఆటోలు 9, కార్ 1 సిజ్ : ఏసీపీ గిరి ప్రసాద్



పెద్దపల్లి జిల్లా: జూన్ 10 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో ఈరోజు గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు ఆధ్వర్యం 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది.వాహన పత్రాలు సరిగా లేని బైక్స్ 55 ఆటోస్ 9 కార్ 1 లను సిజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ గిరి ప్రసాద్ మాట్లాడుతూ....నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఎక్కువయ్యారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లలో సీసీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. సూచించారు. గోదావరిఖని వన్ టౌన్ సీఐ లు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు , ఎస్ ఐ లు సమ్మయ్య, స్వామి, వెంకట్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సింగరేణి మెడికల్ కాలేజీలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి: డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్ బలరామ్



గోదావరిఖని, జూన్ 10 (వాయిస్ టుడే న్యూస్) సింగరేణి భవన్, జులై 10, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజ్(సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) లో సింగరేణికి ప్రత్యేకించిన 5 శాతం రిజర్వేషన్ కోట కింద 7 సీట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈనెల 14వ తేదీలోగా ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించాలని డైరెక్టర్ ఫైనాన్స్ మరియు పర్సనల్ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని పేరు పెట్టడం తో పాటు ఆ కళాశాలలో 5 శాతం సీట్లను సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 75 ను ఈనెల 4వ తేదీన విడుదల చేసిందని, ఈ సదవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలియజేశారు. ఐదు శాతం రిజర్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లభిస్తాయని, ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్ష లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారిలో అత్యుత్తమ ర్యాంకు తో పాటు ఎస్.సి., ఎస్. టి., బి.సి., రిజర్వేషన్ వర్తింపజేస్తూ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సీట్ల కోసం దరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుంచి నిర్దేశిత నమూనాలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్ఆర్డీ శాఖ వారు ఒక సర్క్యూలర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య విద్య చేపట్టాలను కొనే సింగరేణి పిల్లలకు ఇది గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.




## ఘనంగా జాతీయ చేపల రైతుల దినోత్సవం

మక్తల్ జులై 10 (వాయిస్ టుడే) మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ముదిరాజ్ భవనంలో జాతీయ చేపల రైతుల దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ముదిరాజుల ఆరాధ్య దైవం, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన ముదిరాజుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఇదే రోజున చేపల పెంపకంలో ప్రేరిత సంతానోత్పత్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగొన్న డాక్టర్ కే ఎల్ చౌదరి, డాక్టర్ అలికున్ని కృషిని అభినందిస్తూ... వారి జ్ఞాపకార్థం ఇదే రోజున దేశవ్యాప్తంగా జాతీయ చేపల రైతుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశం అంతా ముదిరాజులు పెద్ద సంఖ్యలో అత్యున్నత పదవుల్లో ఉన్నారని, ముదిరాజుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. మొత్తం నియోజవర్గ కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు త్వరలోనే చర్యలు తీసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు బి నర్సింలు, మామిళ్ళ కిష్టప్ప, తిరుపతి నరసింహులు, డాక్టర్ శ్రీరామ్, కావలి శ్రీహరి , వల్లంపల్లి లక్ష్మణ్ , కర్ని గోపి, వాకిటి శ్యామ్, మామిళ్ల పృథ్వీరాజ్, గుంతలి శివకుమార్, అశోక్, కట్టా వెంకటేష్, రేణుకా నర్సింహ, హన్మంతు, బుగ్గప్ప, లొడ్డ అంజి, నవీన్ కుమార్, తిరుపతి వెంకటేష్, తిరుపతి ఆంజనేయులు, రమేశ్, వాకిటి రమేష్ , కల్లూరి గోవర్ధన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికీ పట్టాలు అందించేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే నరేందర్

హనుమకొండ(వాయిస్ టుడే): జీవో 58, 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న గుడిసె వాసుల వెరిఫికేషన్ పూర్తవుతున్న సందర్భంలో సోమవారం కుడా కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ సమావేశం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న గుడిసెవాసుల పూర్తి నివేదిక తీసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలం కాకుండా చెరువు శిఖం, దేవాదాయ, తదితర భూముల వివరాలు తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్లి, కన్ఫర్మేషన్ చేయించి పేదలందరికీ పట్టాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.



## మున్నూరు కాపు కార్పోరేషన్ కోసం ఉధృతంగా పోస్ట్ కార్డు ఉద్యమం

ఖమ్మం (వాయిస్ టుడే): తెలంగాణలో 40 లక్షల మంది మున్నూరు కాపుల అభ్యున్నతి కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనె డిమాండ్ రోజురోజుకు తీవ్రతరమవుతోంది.. తమ డిమాండ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పై వివిధ రూపాలలో ఒత్తిడి పెంచుతున్నారు. దశలవారి ఆందోళన లో భాగంగా తెలంగాణ అంతటా తాహశీల్దార్ నుండి కలెక్టర్ వరకు వినతి పత్రాలు అందజేసారు.తాజాగా కార్పోరేషన్ ఏర్పాటు డిమాండ్ ను సీఎం దృష్టి కి తెచ్చేందుకు పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు .. సోమవారం రఘునాధపాలెం మండలం పాపటపల్లి లో మన్నూరుకాపులు సీఎం కు తక్షణం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఉత్తరాలు పంపించారు.. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ , గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చచ్చు లక్ష్మీనారాయణ , ఇనపాల పరశురాం ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## రోజువారి కూలీలను అడ్డుకున్న గ్రామపంచాయతీ వర్కర్స్

మునగాల 10 జులై (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమ్మె బాట పట్టడంతో గ్రామంలో పారిశుద్ధ్యం ఎక్కడి అక్కడే ఉండడంతో గ్రామ సర్పంచ్ కూలీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని శుభ్రం చేయిస్తున్నారు . అది గమనించిన గ్రామపంచాయతీ వర్కర్స్ సోమవారం రోజు పారిశుధ్య పనులు చేస్తున్న కూలీలను అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. సమ్మె చేస్తున్న తమను పట్టించుకోకుండా కూలీలతో పారిశుద్ధ్య పనులు చేయించడం ఏంటని గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆందోళన నిర్వహించారు. తాము సమ్మె విరమించేంతవరకు గ్రామంలో ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేయవద్దని గ్రామపంచాయతీ వర్కర్స్ కోరుతున్నారు. ఆందోళన కార్యక్రమానికి కార్మిక సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.




## మొక్కుబడిగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### హాజరుకాని పలు శాఖల అధికారులు

కోదాడ/నడిగూడెం, జులై10. (వాయిస్ టుడే ) ఎంపీపీ ఏతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సోమవారం జరిగిన నడిగూడెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,అర్హులకు అందించి నడిగూడెం మండలాన్ని అభివృద్ధి చేస్తామని ఎంపీపీ యాతాకులజ్యోతి మధుబాబు అన్నారు. మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో నడిగూడెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని జెడ్పిటిసి సభ్యురాలు బాణాల కవిత నాగరాజు అన్నారు. ఎంపీడీవో ఎర్రయ్య మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్నందున సర్పంచులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సర్వసభ్య సమావేశంలో కొన్ని శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో, మా సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని ప్రజా ప్రతినిధులు వాపోయారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు దేవ బత్తిని వెంకట నరసయ్య , చాకిరాల సర్పంచ్ యాతాకుల వీరస్వామి, శ్రీరంగాపురం సర్పంచ్ వీరబాబు వీరబాబు, రత్నవరం సర్పంచ్ పగడాల పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోనిరావాలి

### కార్పొరేటర్ హమీద్ పటేల్

ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్స్ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ హమీద్ పటేల్


శేర్లింగంపల్లి, (వాయిస్ టుడే) కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్‌లో గల ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్స్ వాసుల విజ్ఞప్తి మేరకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అపార్ట్మెంట్స్‌కు వెళ్లారు. ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్స్ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ హమీద్ పటేల్ దృష్టికి తీసుకోనిరావటం జరిగింది. ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్స్ వాసులతో కలసి అపార్ట్మెంట్స్ పరిసర ప్రాంతం మొత్తం తిరిగి అక్కడ ఉన్న పలు సమస్యలు తెలుసుకొన్నారు. అందులో ముఖ్యంగా అపార్ట్మెంట్స్ యొక్క దక్షిణ దిక్కు, ఉత్తర దిక్కుకు గల రోడ్ల సమస్యల పై స్పందించి, రోడ్లు వెయ్యటానికి గల అడ్డంకులను తొలగించి, రోడ్ల సదుపాయం కల్పించాలని కోరారు. కొందరు వ్యక్తులు కావాలని రోడ్డును అడ్డుకుంటున్నారని, తక్షణమే స్పందించి రోడ్లు వేయించాలని అపార్ట్మెంట్ వాసులు కార్పొరేటర్ హమీద్ పటేల్ ని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అపార్ట్మెంట్ వాసులకు తక్షణమే రోడ్ల పనులను ప్రారంభించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెంటనే రోడ్ల పనుల ప్రాదిపదికలను తయారుచేసి, రోడ్ల పనులు ప్రారంభించే చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోనిరావాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్ వాసులకు సూచించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ గతో బాటుగా ఏఈ జగదీశ్, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఫ్రెష్ లివింగ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, రఘురామ్ రెడ్డి, తిరుమల రెడ్డి, శ్రీహరి, శ్రీకాంత్, పరేష్ షా, సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.

## కంప్యూటర్‌పై అద్భుతాలు

### తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హంసినికి చోటు



హైదరాబాద్: పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు చిన్నారులు సైతం తమ మేధాశక్తి తో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆరేళ్ల చిన్నారి హంసిని సత్తుఆ కోవకే చెందుతుంది. కంప్యూటర్ పై మైక్రో సాఫ్ట్ పెయింటింగ్ లో 2%ణ,3ణ% లో గ్రాఫిక్స్ సాఫ్ట్ వేర్ ద్వారా రక రకాల చిత్రాలు, డిజైన్లు, ఆకారాలను గీస్తూ అందరినీ అబ్బురపరిచింది. గంటపాటు జరిగిన ఈ కార్యక్రమం అందరినీ అబ్బురపరిచింది. బెంగళూరులో నివసించే ఈ చిన్నారి ఇటీవల హైదరాబాద్ లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభాపాటవాలను చాటింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. దీంతో సంస్థ అధినేత, చైర్మన్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి ఈ చిన్నారికి అభినందన పత్రం, జ్ఞాపిక, మెడల్ అందజేసి సత్కరించారు. ఈ నేపథ్యంలో చిన్నారి తల్లిదండ్రులు సుధీర్, విజయ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు.



## సామాజిక సేవలో పాలుపంచుకోండి

### రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్

హైదరాబాద్: సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్ అన్నారు. విబిజి వ్యవస్థాపకులు మడిపడిగే రాజు జన్మదిన సందర్భంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని పేద మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు వీల్ చైర్స్, జైపూర్ లెగ్స్, స్కూల్ పిల్లలకు స్కాలర్ షిప్స్, నోట్ బుక్స్, పేద మహిళలకు చీరలు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం, అవయవ దానం చేశారు. బర్త్ డే ల సందర్భంగా పార్టీల పేరుతో వేడుకలను జరుపుకోకుండా అవసరమైన వారికోసం సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదుకోవాలని ఆయన సూచించారు. ఉన్నదాంట్లో పేదలకు సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో లార్విన్ సంస్థల అధిపతి వీబీజీ ఫౌండేషన్ చైర్మన్ మడిపడిగ రాము, ప్రసాద్, ఇమ్మడి రమేష్, పబ్బతి రవి, బొల్లం సంపత్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, నీల విజయలక్ష్మి, చీకోటి సాయి నికిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రోగనిరోధకాలపై దృష్టి



పటాన్ చెరు (వాయిస్ టుడే): అంటువ్యాధుల నివారణ కోసం ఉత్పత్తి చేసే రోగనిరోధక ఔషధాల ప్రత్యామ్నాయ ఉత్పత్తి మార్గాలని దృష్టి సారించాలని మలేసియాలోని యూఐటీఏం మారా సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ రవి శేషాల సూచించారు. గీతం. స్కూల్ ఆఫ్ ఫార్మశీలో 'రోగనిరోధక శక్తికి మూలాలుగా మొక్కలు: ఔషధ పంపిణీ మార్గాలు' అనే అంశంపై సోమవారం: ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. ఆ విద్యా సంస్థకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంటువ్యాధులు, నాటికి కారణమయ్యే సూక్ష్మజీవుల గురించి డాక్టర్ రవి వివరించారు. సూక్ష్మజీవుల ద్వారా సంక్రమించే వ్యాధులకు రోగనిరోధక శక్తిని కలిగి ఉండడం, దానిని పెంపొందించుకునేందుకు ప్రత్యామ్నాయ వనరులను కలిగి ఉండవలసిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో ఔషధ మొక్కల పాత్ర గురించి, దానిని వారు చేపట్టిన పరిశోధనలను ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన జవాబులిచ్చారు.. తొలుత, స్కూల్ అఫ్ సార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి.హెర్డు ఆయనను విద్యార్థులకు పరిచయం చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు: ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెండు తరాల జర్నలిస్టుల మధ్య పోటి పెట్టడం తగదు?

**- ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్**

**జేఎన్‌జే స్థలాలపై సుప్రీం తీర్పు సుధీర్ఘకాలం అమలుకాకపోవటం ఆశ్చర్యం: ఎడిటర్ కె.శ్రీనివాస్**

**వేయి మంది జర్నలిస్టుల అంశాన్ని అయిదు వేల మందితో ఎందుకు ముడి పెడుతుంది**

**సంఘీభావం తోడుగా ముందుకు సాగాలి: పాశం యాదగిరి.**

**జేఎన్‌జేకు 70 ఎకరాలు ఇస్తూనే మిగిలిన జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వాలి: ఆర్టీఏ మాజీ కమిషనర్, దిలీప్ రెడ్డి**





హైదరాబాద్: జెఎన్‌జే హౌసింగ్ సొసైటీ స్థలాల విషయంలో రెండు తరాల జర్నలిస్టుల మధ్య పోటీ పెట్టడం తగదని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి పదినెలలు పూర్తయినా ఈ స్థలాలు స్వాధీనం చేయడంలో ?ప్రభుత్వం చేస్తున్న జాప్యం పట్ల సభ్యులు ఆందోళన చెందుతున్నారన్నారు. స్థలాల స్వాధీనం కోసం అన్ని రాజకీయ పక్షాలను సమన్వయం చేసుకుని, ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని జెఎన్‌జె సభ్యులకు సూచించారు.

సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఎన్‌జే సొసైటీ ఫౌండర్ మెంబర్ పివి రమణరావు అధ్యక్షతన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యాక్ హౌసింగ్ సొసైటీ(జేఎన్‌జే మ్యాక్ హెచ్ఎస్) మీడియా సంపాదకులు, ముఖ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తుది తీర్పు అమలు విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. సుప్రీం తీర్పును అమలు చేయకుండా కాలయాపన చేయడంద్వారా ప్రభుత్వమే కోర్టు దిక్కరణ పిటీషన్ వేసేందుకు అవకాశం ఇచ్చిందని చెప్పారు. ఆగస్టులోగా తుదినిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ లోగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో చర్చించి వారి మద్దతు తీసుకోవాలని, దీనివలన ప్రభుత్వంపై ఒత్తిడి కల్పించేందుకు వీలవుతుందన్నారు. జేఎన్‌జే సొసైటీ మేనేజింగ్ కమిటీ ప్రభుత్వానికి చేరువగా వున్నా ఏమాత్రం సభ్యులకు ఉపయోగ పడకపోవడం విచారకరమన్నారు. పేట్ బషీరాబాద్ స్థలం విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందో చర్చించాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు. జేఎన్‌జే కి చెందిన 1100మందితో మిగతా 5 వేలమంది సభ్యుల స్థలాలతో పోటీపెట్టడం భావ్యం కాదని అన్నారు. గతంలో ?ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ నిర్వహించిన సమావేశంలో సైతం జెఎన్‌జె సొసైటీ స్థలాలు మరొకరితో ముడిపెట్టడం తగదని, వారి స్థలాలు వారికే ఇవ్వాలని సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే, ప్రభుత్వం సొసైటీ సభ్యులు ఇచ్చిన వినతి ప్రతాలకు సమాధానం చెప్పాల్సి వుండగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సమస్య జఠిలంగా మారిందన్నారు.

### ఇదే సరైన సమయం: దిలీప్ రెడ్డి

ఎన్నికల సమయంలోనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్థలాలు సాధించుకోవాలని ఆర్టీఏ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలోనే పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించేందుకు చర్యలు చేపడతాయని, ఇందులో భాగంగానే ఈ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్య కూడా పరిష్కారమవుతోందని చెప్పారు. ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడు దఫాలుగా ఇళ్ళస్థలాలు ఇచ్చిన చరిత్ర వుందని, ప్రస్తుతం జెఎన్‌జె సొసైటీకి సంబంధించి స్థలాల అప్పగింత అంశం సుదీర్ఘంగా కొనసాగుతూనే వుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తలచుకుంటే కోర్టు కేసులను కాదని ఇచ్చే అవకాశంకూడా వుందని, కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదని దిలీప్‌రెడ్డి స్పష్టం చేశారు.

### జీవన్మరణ సమస్య: మిట్టపల్లి శ్రీనివాస్

మన తెలంగాణ ఎడిటోరియల్ డైరెక్టర్ మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల స్థలాల సమస్య జీవన్మరణ సమస్యగా గుర్తించి ప్రభుత్వం స్పందించాలని కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో జర్నలిస్టులు ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేవిధంగా కార్యక్రమాలు చేపడుతున్నారనీ, దీనిని తప్పుగా భావించకుండా స్థలాలను స్వాధీనం చేయాలన్నారు. పేట్ బషీరాబాద్‌లోని 38 ఎకరాల స్థలాన్ని వెంటనే సొసైటీకి స్వాధీనపర్చాలన్నారు. ఈ స్థలాల స్వాధీనం కోసం అవసరమైతే నిరాహార దీక్షలు నిర్విరామంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, గాంధేయ విధానంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని సూచించారు. జర్నలిస్టులకు స్థలాల విషయంలో ఏకాభిప్రాయం వున్నదని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి స్పష్టం చేశారు. స్థలాల కోసం జర్నస్టులంతా సామ, ధాన భేద దండోపాయాలను అనుసరించాల్సిందేనని ఆయన సూచించారు. ఎన్నికల ప్రకటన వెలువడేలోగా ఇళ్లస్థలాల సాధన ఉద్యమం తీవ్రతరం చేయాలన్నారు. సోషల్ మీడియాను ఉపయోగించుకుని మరింత చైతన్యంగా పోరాటం చేయాలని, అందరి సంఘీభావమే పునాదిగా ఏర్పరచుకుని, ముందుకు సాగాలని యాదగిరి అన్నారు. కలాలను పాశుపతాస్త్రాలుగా సంధించి స్థలాలు సాధించాలని పిలుపునిచ్చారు. జేఎన్‌జే సొసైటీ మేనేజింగ్ కమిటీ సరిగ్గా పనిచేయకపోవడం వలనే ఈ దారుణమైన పరిస్థితి ఏర్పడిందని టివి9 అసైన్‌మెంట్ ఎడిటర్ జగన్మోహనరెడ్డి అన్నారు. సభ్యులే టీమ్ జేఎన్‌జేగా ఏర్పడి పోరాటం చేయడంపట్ల ఆయన అభినందనలు తెలిపారు.

జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి. అంజనేయులు మాట్లాడుతూ హైదరాబాద్ జర్నలిస్టులు ఏం పాపం చేశారని, వారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో అర్థం కావడంలేదన్నారు. జేఎన్‌జే సభ్యుల పోరాటం వల్ల ఇళ్ళస్థలాలు సాధించడం సానుకూల పరిస్థితులు ఏర్పడగలవన్నారు. సీనియర్ జర్నలిస్టు మ్యాడం మధు మాట్లాడుతూ జేఎన్‌జే సభ్యుల లక్ష్యం ఒక్కటేనని, ఇందులో ఎటువంటి విభేదాలు లేవన్నారు. ఎంతో మంది సభ్యులు చనిపోయారని, వారి ఆత్మలు స్థలాలకోసం ఘోషిస్తున్నాయన్నారు. నాడు 2 లక్షల రూపాయాల విలువైన స్థలాలు అవి నేడు 2 కోట్ల రూపాయలని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు క్షీరాభిషేకం చేసిన సభ్యుల కళ్ళల్లో నేడు రక్తం కన్పిస్తోందన్నారు.

70 ఎకరాల స్థలం మనదేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పు తర్వాత కూడా ఎందుకు జాప్యంజరుగుతోందని మెట్రో దినప్రతిక సంపాదకులు దేవరకొండ కాళీదాస్ ఆవేదన వ్యక్తం చేసారు. అధ్యక్షత వహించిన జెఎన్‌జే ఫౌండర్ మెంబర్ పివి రమణరావు మాట్లాడుతూ ప్రతిసభ్యునికి స్థలాలు వచ్చేలాగా మా పోరాటం వుంటుందని స్పష్టం చేసారు. యూ.ఎన్.ఐ. బ్యూరో ఛీఫ్ నాగేశ్వరరావు, బిసి టైమ్స్ సంపాదకులు సూర్యారావు, సీనియర్ జర్నలిస్టులు ఆకుల ఆమరయ్య, మాలకొండయ్య, సుందర్‌శర్మ, కెవిఎస్ సుబ్రమణ్యం తదితరులు మాట్లాడారు.



## భారతి నగర్ డివిజన్లో ఆర్టీసీ సర్వీసులను వెంటనే ప్రారంభించాలి

**- రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి**

పటాన్చెరు (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో భారతీ నగర్ డివిజన్ యందు ఆర్టీసీ సర్వీసులను కొనసాగించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి అసిస్టెంట్ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ముందుగా రామచంద్రపురం పట్టణం ఎల్ఐజి యందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా ఎల్ఐజి బస్టాప్ వరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో పటాన్చెరువు నుండి హైదరాబాదుకీ, సికింద్రాబాద్ వరకు ఎల్ఐజి, బిహెచ్ఇయల్ మాక్స్ సొసైటీ మరియు యంఐజిలను కలుపుతూ ఆర్టీసీ సర్వీసులు ఉండేవని ప్రస్తుతం ఆ సర్వీసులు నిలిపివేయడంతో ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సుమారుగా ఇక్కడ లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ఇక్కడ రవాణా వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. కావున వెంటనే ఆర్టీసీ సర్వీసులను యధావిధిగా కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిపోలోని అసిస్టెంట్ మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిభారతి నగర్ డివిజన అధ్యక్షులు మన్నె శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు నందా రెడ్డి, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు నారాయణ రాములు, కనకరాజు, రాజేంద్ర, మహిళా మోర్చా నాయకురాలు రత్నకుమారి, పద్మ, దివ్య, ఉమా, బిజెపి నాయకులు లక్ష్మణ్ గౌడ్, మల్లేష్, ఓ బిసి మోచ అధ్యక్షులు బండి యాదగిరి, %దీజేవీ% అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, 281 భూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, 282 బూత్ అధ్యక్షులు రాజు,పెంట రెడ్డి, మురళీధర్ రెడ్డి, రాంబాబు, శేఖర్ గౌడ్ ,శంకర్, గీత మధు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వీధి లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేందర్ గౌడ్‌కు వినతి పత్రం అందజేత



కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ లోని ముస్కిపేట భగత్ సింగ్ వీధిలో చిన్న మార్కెట్‌గా పిలువబడే యాదవ బస్తీ మరియు వీధి గాంధీ బొమ్మ వైపు నుండి హనుమాన్ చౌక్ వరకు ప్రతీ రోజు రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాల నుండి పెట్రోల్ దొంగతనాలు అధికమయ్యాయని, ఈ మేరకు బస్తీలలోని ఏ పనీపాటలేని కొందరు మైనర్లు రోడ్డుపై బైక్‌లతో రాష్ డ్రైవింగ్ లాంటివి చేస్తున్నారని, ముఖ్యంగా గంజాయి ప్రభావం ఉన్న కొందరు ఆకతాయి పోకిరీలు బస్తీ వాసులు పెట్రోలు దోచేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనుక రోడ్డుపై ఉన్న స్థంబాలకు బస్తీ వాసులము కలసి బస్తీలో సొంతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించు కున్నామని, దానికి రక్షణ పరంగా సహాయ సహకారాలు అందిచాలని బస్తీ వాసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేందర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.



### రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు అధికారిక వైభవం కల్పించడంతో

## ఘనంగా గ్రామగ్రామాన బోనాల ఉత్సవాలు

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

పటాన్చెరు (వాయిస్ టుడే): జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో వైభవంగా నిర్వహించిన పోచమ్మగుడిలో బోనాల ఉత్సవాలకు హాజరైన నీలం మధు ముదిరాజ్‌కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఫలహారం బండిని ప్రారంభించారు.పోచమ్మ అమ్మవారు అందరినీ సుఖసంతోషాలతో చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లిగిల్ల ప్రకాష్ చారి, ఉప సర్పంచ్ పెంటెష్, ఎంపిటిసి జనాబాయ్,కుమార్,మాణిక్యం,శ్రీనివాస్, అశోక్, నర్సింలు ,శ్రీనివాస్, శంకర్, రాములు, ప్రదీప్, బిక్షపతి, బాబు, మధు, బాలు, గ్రామ పెద్దలు, ప్రజలు, NMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### అమ్మవారిని దర్శించుకుని, ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్..

పటాన్చెరు(వాయిస్ టుడే ): తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పండుగ సందర్భంగా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ జనాభాయి, గ్రామ అధ్యక్షుడు అర్జున్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్, చంద్రయ్య, సత్తయ్య, వెంకటేష్, రమణ, వై శ్రీనివాస్, సత్యం, సుధాకర్, అర్జున్, ఆంజనేయులు, సందీప్, కరుణాకర్, శ్రీనివాస్, సాయి, కుమార్, రాజు, హరివర్ధన్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాచావని సింగారంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి



పిర్జాదిగూడ, జులై 10( వాయిస్ టుడే ): ఘట్కేసర్ మండలం కాచవని సింగారం గ్రామంలో పలు దాదాపు 1కోటి 50లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు Dr. భద్ర రెడ్డి, ఎంపిటిసిలు, స్థానిక సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల BRS పార్టీ అధ్యక్షులు రమేష్,మున్సిపాలిటీ BRS పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నూతన కమిషనర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



బోడుప్పల్, జులై 10 (వాయిస్ టుడే ) : బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో కార్పొరేటర్ బి%శీ%గి జంగయ్య యాదవ్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతించారు.ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరగా, గౌరవ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తండు విరాసోములు సంవత్సరిక వియోకముల సంస్మరణ సభలో పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పిర్జాదిగూడ, జులై 10 (వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెస్ట్ కమలానగర్ నివాసి తండు సావిత్రి గారి భర్త కీ??శే?? తండు వీరసోములు గారి సంవత్సర విమోకమలు, సంస్మరణ సభలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘంటించి నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్,మద్ది యుగేందర్ రెడ్డి,ఏంపల్ల అనంతరెడ్డి,%బూబాజాూ% అధ్యక్షులు పి. నర్సింహా రావు,%×ఖీఖ% సాధినేని వెంకటేశ్వర రావు,%×ఖీఖ% ఎం. శ్రీనివాస్, హైకోర్టు అడ్వకేట్ చలని వెంకట్ యాదవ్ గారు,రాష్ట్ర %బాదీజ% సెల్ ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, బోడుప్పల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, నాయకులు తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల,సృజన, రఘువర్ధన్ రెడ్డి, ప్రభు,శ్రేయోభిషులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమర కళాకారులకు పాటల నివాళి

కూకట్ పల్లి,జులై 10(వాయిస్ టుడే) తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో జూలై 12న జనగాం పట్టణంలో నిర్వహించే "తెలంగాణ అమర కళాకారులకు పాటల నివాళి"కార్యక్రమ కరపత్రం హైదరాబాద్ సోమాజిగూడా ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన అమర కళాకారులను స్మరించుకోవడం తో పాటు ప్రస్తుతం రాష్ట్రంలో కళాకారుల స్థితి గతుల పై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపందించుకోవడం జరుగుతోందని తెలిపారుప్రజలు, ప్రజాస్వామికవాదులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతా స్వామి(టి పి ఎస్ అధ్యక్షులు), మోహన్ బైరాగి (కవి రచయిత) దరువు అంజన్న (ఓ యు జే ఏ సి చైర్మన్) ఎస్ కే రాజు, అరుణ, సంజీవ్, జె. పరుశురాం, డా: కంటె సాయన్న, సుధాకర్, రవి, భాస్కర్ తదితులు పాల్గొన్నారు.

## నామాల రవీంద్ర సూరికి జాతీయ పురస్కారం...



కూకట్ పల్లి: జులై 10(వాయిస్ టుడే) నామాల రవీంద్ర సూరి రచించిన తొలి కవితా సంపుటి అనాహత కు ఆచార్య పద్మశ్రీ ఇనాక్ జాతీయ పురస్కారాన్ని సైమన్ ఫౌండేషన్ వారు ప్రకటించారు. ఈ పురస్కారాన్ని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రధానం చేశారు. గతంలో ఇదే పుస్తకానికి అస్తిత్వం రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఇప్పుడు నేషనల్ పురస్కారం రావడం ఎంతో ఆనందంగా ఉందని రచయిత దర్శకుడు నామాల రవీంద్ర సూరి సంతోషాన్ని వెలిబుచ్చారు. అనేక సినిమాలకు, సీరియల్స్ కు రవీంద్ర సూరి రచయితగా పనిచేశారు. ఓవైపు సమాజాన్ని జాగ్రత్తపరిచే రచనలు చేస్తూనే మరోవైపు ఆహ్లాదకరమైన ఆనందాన్ని పంచే ఆరోగ్యకరమైన సినిమాలకు పని చేస్తున్నారు. తనకి పురస్కారం ప్రకటించిన నిర్వాహకులు కళా రత్న బిక్కి కృష్ణ కి రవీంద్ర సూరి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండవ "ఏఎన్ఏం"లను పర్మినెంట్ చేయాలి

### ఎమ్మెల్సీ కవితను కోరిన రెండవ ఏఎన్ఏంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమత



జగిత్యాల, జులై 10 ( వాయిస్ టుడే ప్రతినిధి) : రెండవ ఏఎన్ఎం లను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని, పనిబారం తగ్గించాలని రెండవ ఏఎన్ఏం ల సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల మమత ఎమ్మెల్సీ కవితను కోరారు. సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమతతో పాటు జయసుధ, జ్యోతి, పద్మ, శైలజ, జయప్రద, నీరజ లు కలిసి రెగ్యులరైజ్ చేయాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ తమపై పడుతున్న పని భారం తగ్గించాలని, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో తీవ్రమైన పని ఒత్తిడి ఉందని, మాతా శిశు సంరక్షణ సేవలు, గర్భిణి స్త్రీల నమోదు మొదలు వారు ప్రసవించే వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు చేయించడం భారంగా ఉందని కవిత దృష్టికి మమత తీసుకువచ్చారు. ప్రసవం వరకు తోడుండడం, పిల్లలకు టీకాల కార్యక్రమం, గృహ సందర్శన సేవలు, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాలు, మలేరియా, డెంగ్యూ వంటి కీటక వ్యాధుల నిర్మూలన, కుష్ఠ వ్యాధి నివారణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమముతో పాటు సీజనల్ వ్యాధుల చికిత్సలకు అన్నీ తామే చేస్తున్నామన్నారు. అంతేకాక కెసిఆర్ కిట్, డాటా ఎంట్రీ, ఇ-సంజీవని టెలిఫోన్ కాల్స్, 32 రిజిష్టర్ల డాటా ఎంట్రీ, టీకాల కార్యక్రమము, డేటా ఎంట్రీ వంటి అనేక పనులు మేము చేస్తు ఒత్తిడికి గురవుతున్నామని మమత వివరించారు. ప్రతి గ్రామంలో, అర్బన్ వార్డుల్లో ప్రజలకు దగ్గరగా ఉండి ఇల్లిళ్లు తిరిగి వారి బాగోగులు చూసే ఏకైక ప్రభుత్వ శాఖ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అంటూ అందులో గత 16 ఏళ్లుగా పనిచేస్తున్న మాగురించి ఎవరూ పట్టించుకోవడం లేదని, వెంటనే మమ్మల్ని రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రజల సంక్షేమ కోసం మేము తీవ్రంగా శ్రమిస్తున్న, మా సంక్షేమం గురించి ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది 2 వ ఏఎన్ఏం లు పదవీవిరమణకు దగ్గరగా ఉన్నారని, వారిని అందుబాటులో ఉన్న ఖాళీలలో సీనియరిటి, ఆర్ఓఆర్ ఆధారంగా ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని కవితకు విజ్ఞప్తి చేశారు.

ముందుగా ఎంపిహెచ్ఏ మాదిరిగా మూలవేతనం, కరువుభత్యం,ఇంటి అద్దె చెల్లించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్సీనీ మమత కోరారు. ఒకవైపు పని ఒత్తిడి మరోవైపు చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులను ఎదూర్కొంటున్నామని, పెరిగిన ధరలతో మా జీతాలు పోటీపడలేక జీవచ్చవ%శీ%లా బతుకున్నామని, మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రెగ్యులరైజ్ చేయాలని మమత ఎమ్మెల్సీ కవిత కు విజ్ఞప్తి చేశారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసిన మేడిపల్లి పోలీసులు



మేడిపల్లి, జులై 10 ( వాయిస్ టుడే ) : జల్సాలకు అలవాటు పడి ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని,4 జువనైల్ బాయ్స్ ను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుండి 25 తులాల బంగారు ఆభరణాలు,వెండి వస్తువులు,1 ఆటో,1 బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. సుమారు వీటి విలువ 15,50000 గా గుర్తించారు. మల్కాజ్ గిరి డీసీపీ జానకి తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి చౌరస్తాలో పోలీసుల తనిఖీలో భాగంగా ఇద్దరు వ్యక్తులు బైక్ పై వెళ్తూ పోలీసులను తప్పించుకొని వెళ్లే ప్రయత్నం చేశారు.వారిని పట్టుకొని పోలీసులు విచారించగా వరుస ఇండ్లలోని దొంగ తనాలు చేశామని నేరాన్ని అంగీకరించారు.వీరు సెంట్రింగ్ లేబర్ పని చేస్తూ ఉప్పల్ అమృత కాలనిలో నివాసం ఉంటున్నారు.వీరి స్వస్థలం మహబూబాబాద్,వరంగల్. రాపోలు కృష్ణ(19),సంపంగి సాంబయ్య (37),వీరితో పాటు 4 జువనైల్ బాయ్స్ ను అరెస్టు చేశారు.నిందితులను అరెస్ట్ చేసిన పోలీసుల బృందాన్ని రివార్డు అందించి అభినందించారు. ఎవరైనా కొత్త వ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చే ముందు వారి వివరాలు తెలుసుకొని ఇవ్వాలని ఇంటి యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ( డి జి పి ) జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి,మేడిపల్లి సిఐ గోవర్ధన గిరి పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్‌లో ఆరు డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్‌ల నియామకం



జూబ్లీహిల్స్ జులై 10 (వాయిస్ టుడే ) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆరు డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ లను, మల్కాజ్గిరి ఎంపీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. డివిజన్ ప్రెసిడెంట్ లకు బాధ్యతలు అప్పజెప్తూ డివిజన్లో కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఎక్కువ మంది కార్యకర్తలను పార్టీలోనికి ఆహ్వానించాలని ఇంటింటికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియపరచి కాంగ్రెస్కు ఓటు వేసే లాగా పనిచేయాలని కోరుతూ నియామక పత్రాలను అందించారు. 94 షేక్పేట డివిజన్ అధ్యక్షుడిగా డి సత్యనారాయణ సెల్ నెంబర్ 73964788 85 , 96 యూసుఫ్గూడ డివిజన్ కు సురేందర్ యాదవ్ సెల్ నెంబర్ 924636 5073, 99 వెంగళరావు నగర్ డివిజన్ కు బిట్ట సుశీల్ కుమార్ సెల్ నెంబర్ 9505048069, 101 ఎర్రగడ్డ డివిజన్ కు కృష్ణ కుమార్ 9555855574 , 102 రహమత్ నగర్ డివిజన్ కు మహమ్మద్ లియాకత్ అలీ సెల్ నెంబర్ 9246 542848, 103 బోరబండ డివిజనకు బి అశోక్ సెల్ నెంబర్ 9393 944457. కార్యకర్తలు ఎవరైనా మీయొక్క డివిజన్ అధ్యక్షులను కలిసి మీ యొక్క సమస్యలు తెలియపరచాలని అన్ని డివిజన్ ల కార్యకర్తలను నాయకులను కోరుతున్నారు.

## వార్డు కార్యాలయ సిబ్బంది డివిజన్ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### కార్పొరేటర్ శిరీషా బాబూరావు



కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బాలాజీనగర్ వార్డ్ కార్యాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రారంభించిన వార్డ్ స్థాయి పరిపాలనా విభాగంలో ప్రజల నుంచి ఎటువంటి స్పందన లభిస్తోందని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎంతవరకు పరిష్కరిస్తారని కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆమె డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయానికి వస్తుంటారని, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి తదనుగుణంగా పరిష్కరించాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 230 కిలోల గంజాయి పట్టివేత.. ఐదుగురు నిందితులు అరెస్టు

### ఇన్నోవా కారు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం

కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే) పోలీసుల కళ్లు కప్పి కొందురు వ్యక్తులు అక్రమంగా కారులో తరలిస్తున్న తరలిస్తున్న ఐదుగురు నిందితులను కూకట్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. కూకట్ పల్లి స్టేషన్ పరిధిలో 230 కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు, గంజాయితోపాటు ఇన్నోవా కారు, ఐదు మొబైల్ ఫోన్లతో పాటు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల ప్రకారం సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్ఓటి మాదాపూర్ పోలీసులు, కూకట్ పల్లి పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడులలో అందిన సమాచారం మేరకు గంజాయి తరలిస్తున్న ఐదుగురి వ్యక్తులతో పాటు రెండు వందల ముప్పై కిలోల గంజాయి తరలించడానికి ఉపయోగించిన ఇన్నోవా వాహనంతో పాటు ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.వాటి విలువ మొత్తం సుమారు రూ.97 లక్షలు ఉంటుందని బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని యువత గంజాయి మత్తులో పడి జీవితాన్ని చిత్తు చేసుకోకూడదని సూచించారు. గంజాయి తరలిస్తున్న విజయ్, మహమ్మద్, అల్లావుద్దీన్, అఖిల్, అజిత్, వంశీలను అదుపులోకి తీసుకుని విచారించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మహమ్మద్ అల్లావుద్దీన్ పైన గతంలో మూడు కేసులు ఉన్నాయని, ఈ గంజాయి కేసుతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసిపి చంద్రశేఖర్, బాలానగర్ ఇన్స్పెక్టర్ భాస్కర్ తో పాటు ఎస్ఓటి మాదాపూర్ జోన్ ఇన్స్పెక్టర్ మరియు టీంకు అభినందనలు తెలుపుతూ రివార్డులు ఇప్పిస్తామన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రానికి రోగులకు మానవత దృక్పథంతో కుర్చీలు అందజేసిన తుమ్మల మోహన్ కుమార్



కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ లోగల ఆరోగ్య ఉపకేంద్రానికి వైద్యురాలు రమాదేవికి కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు తుమ్మల మోహన్ కుమార్ 10 కుర్చీలను ఉచితంగా రోగుల అవస్థలను గుర్తించి వారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కుర్చీలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రానికి సుమారుగా ప్రతిరోజు 30 నుంచి 40 మంది ఆరోగ్య సమస్యలపై వస్తుంటారని మరియు బుధవారం రోజు చిన్నపిల్లలకు టీకాలు వేయించడానికి సుమారుగా 100 నుంచి 150 వరకు వస్తుంటారని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు కూర్చోడానినికి ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు లేక చాలా ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి చలించి మానవత్వం తో 10 కుర్చీలను అందజేశానని తెలిపారు. ఈవిషయమై స్థానికులు ఆయన ఉదార స్వభావానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో స్వశక్తితో ముందడుగు వేయాలి

### మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ మహిళా మండలి భవనంలో ఖార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ముఖ్య అతిథులుగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఖార్డు సంస్థ నిర్వాహకులు సుమన్ మల్లాది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఖార్డు సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత శిబిరాన్ని మహిళలు సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసుకున్న తర్వాత నిర్వాహకులే ఉద్యోగాలు కల్పిస్తారని, ఒకవేళ కొంతమంది మహిళలు సంఘటితంగా ఏర్పడితే ఆర్డర్లు కూడా ఇప్పిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖార్డు సంస్థ నిర్వాహకులతో మాట్లాడి ప్రతి డివిజన్ లో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతుల ఏర్పాటు చేయించి మహిళల ఉన్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఓ మురళి, సురేష్ నాయుడు, సాంబశివ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పవన్ రెడ్డి, సూర్యకళ, హరిత, అనురాధ, మేరీ, ఆదిలక్ష్మి, సుజాత, శాంత అశ్విని, పాల్గొన్నారు.

# నాలుగు రోజుల్లోగా సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం

## -జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 10,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూమగ్గిడి సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు కనీసం త్రాగటానికి మంచినీటి సౌకర్యం లేదని, ప్రభుత్వ మెను ప్రకారం భోజన సౌకర్యం సరిగా లేదని,బోధన సిబ్బంది సరిగా బోధించకపోవడం వలన చదువుకోవడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,విద్యార్థులకు సంబంధించిన టాయిలెట్స్ పరిశుభ్రంగా లేక వ్యాధుల బారిన పడుతున్నారని,హాస్టల్ లో సమస్యల పైన ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల వద్ద ఆందోళన చేయడం జరిగిందని,ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని,వారు కూడా త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందని, నాలుగు రోజుల్లోగా సమస్యల ను పరిష్కరించకపోతే విద్యార్థుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో చెగ్యం ఎంపిటిసి తిరుపతి,ముత్తునుర్ ఎంపిటిసి మంజుల,మాజి సిగిల్ విండో వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,కానుగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలి: సుగుర్తి జగదీశ్వరాచారి

తిమ్మాపూర్, జూలై 10( వాయిస్ టుడే): గ్రామాల్లోని అర్హులైనవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి గొర్రెల పెంపక దారుల సహకార సంఘ సభ్యులకు సూచించారు.మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘ సభ్యులకు సోమవారం మండల బిజెపి పక్షాన శాలువాలతో సన్మానం చేసి మిఠాయిల తినిపించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అంకిత బావంతో పనిచేసి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధి కి సంబందించిగానీ, ప్రభుత్వ పథకాలలో నిర్లక్ష్యంకు గురైనప్పుడు గానీ పార్టీ పక్షాన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సంఘ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు తమ్మనబోయిన ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన మల్లేశం యాదవ్,డైరెక్టర్లు బొడ్డు అశోక్ యాదవ్,తమ్మనబోయిన మోహన్ యాదవ్,కాల్వ సంపత్ యాదవ్, తమ్మనవేణి రాజు యాదవ్,బైకనీ పద్మ,సంఘం పెద్దలు తమ్మనవేణి రాజమల్లు, తమ్మనవేని రాజు,దాడి మొండయ్య,పొలవేని ఓదెలు, తమ్మనవేణి శ్రీనివాస్,కొమ్మ గట్టయ్య, తమ్మనవేణి కుమార్,తమ్మనవేణి సంపత్,తమ్మనవేణి మహేష్,కొమ్మ కుమార్, ఆవుల రాజు, శ్రీనివాస్, తమ్మనవేణి రమేష్, భరత్, అజయ్ బిజెపి నాయకులు దుర్సెట్టి రమేష్,పుట్ట ఓంకార్,గాజుల అజయ్,శాబోలు గణేష్,బొడ్డు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల డిమాండ్స్‌ని, సమస్యలని ప్రభుత్వం పరిష్కరించాలి

కరీంనగర్ టౌన్, జూలై 10 ( వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ ముందు గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు వారి డిమాండ్స్ కోసం దీక్ష చేస్తుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని పద్మాకర్ రెడ్డి ఎద్దేవా చేసారు. వారికి ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం చెల్లించాలని అలాగే వారికి బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలని అదులుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పద్మాకర్ రెడ్డి తో పాటు జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడు, రాష్ట్ర %ంఎ% సెల్ కన్వీనర్ రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నూనె గోపాల్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లింగమూర్తి పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోడప్రతి ఆవిష్కరణ



కరీంనగర్ టౌన్, జూలై 10 ( వాయిస్ టుడే): బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో ఈ నెల 15న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ఆధ్వర్యంలో జరిగే బీసీల రాజకీయ ప్లినరీకి సంబంధించిన గోడప్రతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ జనాభాలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలకు వచ్చే ఎన్నికల్లో 70 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో 27 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, మెమెంతో మకంత, ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో ముందుకు పోతామని తెలిపారు. అగ్రకుల ఆధిపత్య పాలనకు చరమ గీతం పాడుదాం, మన రాష్ట్రంలో మన పాలన తెచుకుందాం. బీసీలకు బీసీ బంధు ప్రకటించాలని, బీసీలకు రాష్ట్రంలో 20వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, ఉపాధ్యక్షుడు మంతెన కిరణ్, అధికారప్రతినిధులు ఎడ్ల సురేందర్,కైతోజు బ్రమ్మచారి, దుంపట మురళి, యువజన సంఘం అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్, మాదాసు సంజీవ్, దేవరకొండ సంతోషిని, సొల్ల స్వరూప రాణి, కోతకొండ జ్యోతి, ప్రశాంత్, బియ్యని తిరుపతి, వంగల రవి గోపాల్, వరాల నరేందర్. పెంట శ్రీనివాస్ పాల్గొన్నారు.ద

## 12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు యువజన సంఘాల సంపూర్ణ మద్దతు



కరీంనగర్, జులై 10 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారించకుండ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖ రికి నిరసనగా ఈనెల 12వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కరీంనగర్‌లోని ఎఐవైఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం యువజన సంఘాల సమావేశం ఎఐవైఫ్ జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపెల్లి యుగంధర్, డి వై ఫ్ ఐ జిల్లా అధ్యక్షులు డి. నరేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నా దని విమర్శించారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా విద్యారంగంపై సమీక్ష చేయకుండా కెసిఆర్ విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠ శాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ సకాలం లో అందించాలని, మన ఊరు మన బడి పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు. పాఠశాల ల్లో, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు లను భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లల్లో, గురుకులాల ల్లో సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెంచిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బంద్ విజయవంతానికి విద్యార్థులు, తల్లితండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐవై ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చెంచల మురళి,డి వై ఫ్ ఐ నాయకులు అజయ్ పి వై ల్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, రమేష్, కాంగ్రెస్ అసెంబ్లీ యువజన అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇవ్వండి లేదా గద్దె దిగండి: పోల్సాని సుగుణాకర్ రావు

కరీంనగర్ టౌన్, జూలై 10( వాయిస్ టుడే): 2014 ఎన్నికలలో ఇల్లు లేని వారి అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆహామిని విస్మరించడాన్ని నిరసిస్తూ ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ ముందు డబల్ బెడ్ రూమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు ఇట్టి ధర్నాను ఉద్దేశించి డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి కన్వీనర్, బిజెపి జాతీయ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ పొందటం అనేది ఇల్లు లేని వారి హక్కు అని కెసిఆర్ లేదా టిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం కాదని చెప్పారు. 2014లో ఇచ్చిన హామీని అమలు పరచమని ఈరోజు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ఇల్లు లేని పేదల గొంతు చప్పుడు అని, వారి బాధని కష్టాన్ని వేదనను వెళ్ళబుచుకోవడానికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారని తెలిపారు గ్రామాలలో టిఆర్ఎస్ సర్పంచులు వార్డ్ మెంబర్లు కార్పొరేటర్లు కౌన్సిలర్లు ఈ ధర్నాకు వచ్చే వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఇల్లు లేని వారు తరలి రావడాన్ని అభినందించారు. బిఆర్ఎస్ నాయకుల అడ్డుకునే బధులు



డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించవచ్చు కదా అని వారిని ప్రశ్నించారు. పోలీసులు కూడా అనుమతిని ఇవ్వకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. డబల్ బెడ్ రూమ్ సాధించేవరకు పోరాట సమితి విశ్రమించబోదని కెసిఆర్ తక్షణమే ఇల్లు లేని వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల పదవి కోల్పోక తప్పదని హెచ్చరించారు. మహాధర్నా తదనంతరం పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకపోయే ప్రయత్నం చేయగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కలెక్టర్ వద్ద తమ గోడును విన్నవించుకోవడానికి ఇల్లు లేని వారు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు పోలీసుల మరియు ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. డబల్ బెడ్ రూమ్ పోరాట సమితి డిమాండ్ మేరకు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, కలెక్టర్ కార్యాలయ గేటు ముందుకి వచ్చి దరఖాస్తుదారుల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కన్నబోయిన ఓదెలు,లింగంపల్లి శంకర్,బేతి మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భాషవేణి మల్లేశం, దుర్గం మారుతి, అమర్నాథ్, గడ్డం నాగరాజు, మొలుగురి కిషోర్, కల్లపెల్లి అశోక్, సోన్నాకుల శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్, కామారపు నరహరస్వామి, నగునూరి శంకర్, ఇంద్రారెడ్డి, పొన్నగంటి శంకర్, సుజాత రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రజలు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రజల స్పందన తెలియజేయండి

### నగర మేయర్ బంగి అనిల్ కుమార్

పెద్దపల్లి జిల్లా జూన్ 10 వాయిస్ టుడే న్యూస్ గోదావరిఖని రామగుండం కార్పొరేషన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి పౌరులు తమ ప్రతిస్పందన సమర్పించాలని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్ , డిప్యూటీ కమిషనర్ నారాయణ రావు ఒక ప్రకటనలో కోరారు. వెబ్ సైట్ https://sbmurban.org/feedback లో మొబైల్ నెంబర్ నమోదు చేసి ఓ టి పి తో లాగిన్నై వివరాలు నమోదు చేసి నాలుగు ప్రశ్నలకు అవును /కాదు సమాధానం సమర్పించాలని కోరారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి జిల్లా జులై,10(వాయిస్ టుడే ప్రతినిధి) సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్డిఓ సాయన్న లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ రాజారాం , జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి చిత్ర పటానికి నివాళులు అర్పించిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

జగిత్యాల జిల్లా బ్యూరో(జులై 10,23)వాయిస్ టుడే:ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి ఎల్ జి రామ్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్,విద్యాసాగర్ రావు,జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత సురేష్,మాజీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ రాజేశం గౌడ్,మాజీ మార్క్ ఫెడ్ చైర్మెన్ లోక బాపు రెడ్డి,ఎంపీపీ లు,జెడ్పీటీసీ లు,ప్రజాప్రతినిదులు,తదితరులు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులనుపరామర్శించినారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి సన్మానం



జగిత్యాల (10,23)వాయిస్ టుడే:జగిత్యాల జెడ్పీ క్యాంప్ కార్యాలయంకి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క కి జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్యే లు సంజయ్ కుమార్ కల్వకుంట్ల విద్యా సాగర్ రావు జెడ్పీటీసీ లు ఎంపీపీ లు పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, తదితరులు స్వాగతం పలికి సన్మానం చేసినారు.

## సహకరించిన ఎంపిపి, సర్పంచ్, గ్రామస్తులకు, ధన్యవాదాలు: ఎస్సైదత్తాత్రి



జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 10,23)వాయిస్ టుడే: జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం బురుదేశ్ పల్లి గ్రామం వద్ద, ధర్మపురి పట్టణ వెలుపల జగిత్యాల వెళ్లే దారిలో జాతీయ రహదారిపై పెద్ద గుంతలు పడటంతో అటుగా వాహనాలపై వెళ్లే ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. ఇట్టి విషయమై బురుదేశపల్లి సర్పంచ్ రాజేష్, ఎంపీపీ చిట్టిబాబు తో పాటు గ్రామస్థులు ముందుకొచ్చి సిమెంట్, కాంక్రీట్ వేసి గుంతలు పూడ్చి ప్రమాదాలు అరికట్టేందుకు చేసిన కృషి చాలా గొప్పది. గుంతలు పూడ్చిన గ్రామ ఎంపిపి, సర్పంచ్ తోపాటు సహకరించిన గ్రామ ప్రజలకు ధర్మపురి పోలీస్ తరుపున ధర్మపురి ఎస్సైదత్రాత్రి లి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# దేశం కోసం విద్యార్థి ఉద్యమం: మల్యాల రాకేష్




కరీంనగర్ టౌన్, జూలై 10( వాయిస్ టుడే): జూలై 9న జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి మొదలుకొని కోర్టు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ ఏబీవీపీ గత 75 సంవత్సరాలుగా ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయవాద సిద్ధాంతం వైపు నడిపిస్తూ దేశ కోసం పని చేయాలని, అనేకరకాల విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఎన్నో విజయాలను సాధించి ,విదేశీ భావజాల ఈ దేశ వ్యతిరేకుల పట్ల విద్యార్థులను జాగృతం చేస్తూ జాతీయవాదాన్ని నింపుతూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది అని అన్నారు. 1949 జూలై 9న కొంతమంది విద్యార్థులతో ఢిల్లీ యూనివర్సిటీ కేంద్రంగా ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కళాశాల క్యాంపస్లు నుండి మొదలుకొని యూనివర్సిటీ వరకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత అంశాలతో స్వామి వివేకానంద ఝాన్సీ రాణి అంబేద్కర్ ఆశలతో ముందుకు సాగిపోవాలని వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్క చిట్టచివరి భారతీయునికి కూడా కూడు గూడు గుడ్డ విద్య వైద్యం విషయంలో సమకూర్చే విధంగా అనేక రకాల కార్యక్రమాలు చేపడతా ఉంది అని వారు అన్నారు. ఆనాడు ప్రారంభించబడిన విద్యార్థి పరిషత్ వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యమని ఆనాడు ఆంగ్లేయుల పాలన కొనసాగడానికి ముఖ్య కారణం ఆర్థికంగా వెనుకబడుతనం మన లోపల ఐకమత్యం లేకపోవడమే దాదాపు 200 సంవత్సరాలు మనపై అధికారం చలాయించి అనగదొక్కబడడం జరిగింది కానీ విద్యార్థి పరిషత్ ప్రతి ఒక్కరి లోపల చైతన్యం నింపుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ఆదర్శ మార్గంగా ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి తన జీవిత లక్ష్యాలను చేరుకునే విధంగా రూపకల్పన చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఆనాడు జాతీయ జెండా కోసం స్వాతంత్రం అనంతరం కూడా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రాణాలకు సైతం తెగించి జాతీయ జెండా గౌరవాన్ని కాపాడే విధంగా కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తలు ఎంతోమంది నేడు విద్యార్థి పరిషత్ లో చూసాము వారందరి ఆశయాలకు అనుగుణంగా మనమంతా పల్లె పల్లె కేగి ప్రజా సేవలను చేస్తూ అందరినీ ఏకతాటికి పైకి తీసుకురావడమే ఎబివిపి లక్ష్యం అన్నారు. ఏబీవీపీ భారతదేశానికి పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ అండ్ యూత్ ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు అనేకం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందున్న సంస్థ అని చెప్పడం గర్వకారణం అని కొనియాడారు. భారతదేశం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటక నుంచి కటక్ వరకు అంతా ఒక్కటే అనే విధంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో సీల్, వివిధ రకాల ప్రాంతాలకు చెందిన విద్యార్థులతో పరిటాల నిర్వహించి జాతీయవాదాన్ని పెంపొందించడం దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా అనేక రకాల కార్యక్రమాలు తీసుకోవడం లో ముందుంది. ఈ సందర్భంగా వారు తెలియజేశారు ప్రతి ఒక్క విద్యార్థి ఏబీవీపీలో భాగస్వామి పంచుకుంటూ సమ సమాజ నిర్మాణానికి దేశ శ్రేయస్సు కోసం పనిచేయాలని మనతోపాటు అందరిని చేర్పించే విధంగా మన కార్యాచరణ రూపొందించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి విష్ణు జోనల్ ఇన్చార్జులు నితీష్, నందు, శ్రీ వర్ధన్, నగర సంయుక్త కార్యదర్శి లు సమిత్,వంశీ,రాకేష్, మధు,రంజిత్, శివ, సాయి, శ్రామిక, చరణ్, చందు, యోగేష్ సాయికిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## లెన్స్ ఇంటర్నేషనల్ 320g ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

కరీంనగర్, జులై 10 (వాయిస్ టుడే): లెన్స్ ఇంటర్నేషనల్ 320g ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ చౌరస్తా వద్ద అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ మంద వెంకటరమణారెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ అంగ రిలీఫ్, చింతల కిషన్ పటేల్, క్లబ్ ప్రెసిడెంట్ కాముని తిరుమలేష్, గొట్టముకుల కోమల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాడం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు



వేములవాడ, జులై 10 (వాయిస్ టుడే) ఈరోజు వేములవాడ పోలీస్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన మేరకు ఈరోజు వేములవాడ పోలీస్ స్టేషన్ నిర్వహించిన కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ వాలేంటర్స్ ప్రోగ్రాంలో బాగముగా వలంటేయర్స్ కు అతవసర పరిస్థితిలో ప్రాణానికి అపాయంలేకుండా సిపిఆర్ చేసి ఏవిధంగా రక్షించాలి అని నేర్పించారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ వెంకటేష్, ఎస్సై వెంకట్రాజం, ప్రసాద్రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై దిలీప్, ఆర్.ఎం.పి వైద్యులు రాజమౌళి, వెంకన్న, బిక్షపతి, బాలయ్య, లింబద్రి, మంద వెంకన్న, శ్రీనివాస్ చంద్రగిరి శ్రీనివాస్, భాస్కర్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు




## విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి

### భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్

కామారెడ్డి జిల్లా: జులై 10(వాయిస్ టుడే ప్రతినిధి) ఈనెల 12న జరిగే విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని స్థానిక కార్యాలయంలో భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ విద్యాసంస్థల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు రాకపోవడం యూనిఫామ్ రాకపోవడం సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన ఉద్యోగాలు మనకే మన సంపద మనకే అన్న కేసీఆర్ ఈ రోజు ఆంధ్ర పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలను తెలంగాణ నుంచి తన్ని తరుముతామని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు వాళ్ళు చెప్పిందే వింటూ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకా స్తున్నారన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా తిరుపతిరావు కమిటీని బహిర్గతం చేయకుండా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన బిల్లులు రాక విద్యార్థులు పస్తులు ఉండాల్సివస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురుకులు, కేజీవీబీలు అద్దె భవనం నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కేజీ టు పీజీ నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పిన మాట అమలు చేయకుండా ప్రవేట్ యూనివర్సిటీలను బిల్లును తీసుకొచ్చి అనుమతి రాకుండా అడ్మిషన్ తీసుకొని విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారుగత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పై తరగతులకు చదువుకు వెళ్లాల్సిన విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యాలు సర్టిఫికెట్ ఇవ్వకుండా చదువుకు దూరమవుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. కెసిఆర్ విద్యార్థి వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 12 జరగబోయే బంద్ ను విజయవంతం చేయాలని కోరుతున్నాము పెండింగ్లో ఉన్న ఐదువేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, జూనియర్ డిగ్రీ కళాశాల మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలి. మన ఊరు మనబడి కార్యక్రమం ప్రతి స్కూలుకు వర్తింపజేయాలి, విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టలను బలోపేతం చేయాలి, గురుకుల కళాశాలలకు సొంత భవనాలను నిర్మించాలి. ప్రైవేటు యూనివర్సిటీ బిల్లను వెంటనే రద్దు చేయాలి, లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారూ. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యశ్వంత్, బులెట్, ఉపాధ్యక్షులు ఆర్బాస్ ఖాన్, కార్యదర్శి రాజు, నాయకులు రాహుల్, సాయి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి

### -జిల్లా అదనపు కలెక్టర్లు



రాజన్న సిరిసిల్ల, జులై 10 (వాయిస్ టుడే) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. సత్య ప్రసాద్, ఎన్. ఖీమ్యా నాయక్ లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి సమస్యలపై 14, మున్సిపల్ 8, ఇతర శాఖలు కలిపి మొత్తం 60 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ లు ప్రజల నుంచి స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజే యాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాస్, వేములవాడ ఆర్డిఓ పవన్ కుమార్ , జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్



రాజన్న సిరిసిల్ల, జులై 10 (వాయిస్ టుడే) అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను జిల్లా మైనింగ్ ఎడి సైదులు సోమవారం సీజ్ చేశారు. సోమవారం అగ్రహారం గుట్ట ప్రాంతం నుండి అక్రమంగా టిప్పర్ నంబర్ జిజె 06%% 7332 గల వాహనం మట్టి తరలిస్తున్నట్లు ఏడి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన ఏడి సంబంధిత టిప్పర్ సీజ్ చేసి,వేములవాడ బస్ డిపో కు తరలించారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి సైదులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.




## ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### -డిఐఈఓ వినతి పత్రం అందజేత

రాజన్న సిరిసిల్ల, జులై 10 (వాయిస్ టుడే) ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ మాట్లాడుతూ ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. సాక్షాత్తు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల లో టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలలకు నూతన భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు సకాలంలో పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్లు ఏడాదికి 10,000 రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా గతంలో కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తానని మాట ఇచ్చి ఏడేళ్లు గడుస్తున్నప్పటికి అమలు చేయలేదు. వెంటనే మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. ఇటీవల కేటీఆర్ బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత టాబులు పంపిణీ చేస్తామని చెప్పి, కేవలం కొంతమంది విద్యార్థులకు మాత్రమే ఇచ్చిరని, పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందించలేదు కావున వెంటనే జిల్లా లో నీ అన్ని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత టాబులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ డిమాండ్స్ అన్ని నెరవేర్చిన పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకులు శ్రావణ్ ,మధు ,గణేష్ సాయి తేజ ,షాదుల్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకే వర్గానికి భు కేటాయింపు రద్దు చేయాలి: కెంచ శేఖర్

కరీంనగర్ రూరల్ , జూలై 10 (వాయిస్ టుడే): కొత్తపల్లి పట్టణ పరిధిలో ఉన్న విత్తనా పరిశోధన కేంద్రములో ఉన్న భూమిని ఒక్క వర్గానికి 9ఎకురాల భూమిని కేటాయించాలని ఆ వర్గానికి అలాట్మెంట్ చేసే విధానాన్ని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కు బీజేపీ పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గతంలో కొత్తపల్లి పట్టణంలో ఉన్నా పురాతనవైన శివాలయం ఇప్పుడు చీకటి గుడి పిలవబడే శివాలయం గుడికి నిర్మాణానికి అదే విత్తన పరిశోధన కేంద్రం లో 5ఎకురాల భూమిని ఇవ్వాలని అడిగిన కూడా ఇవ్వలేదు, అదేవిదంగా పట్టణములో వడ్లు అమ్ముకోవడానికి రైతులకు 10ఎకురాలు అడుగుతే కూడా ఇవ్వలేదు,కానీ ఇప్పుడు తక్కువ మెజార్టీ ఉన్న వర్గానికి 9ఎకురాలు ఇవ్వడాని, చూస్తే ఎక్కువ ఉన్న మెరజార్టీ ప్రజల మనోభాలు దెబ్బతిసేవిదంగా ఉన్నందున, వెంటనే అలాటిమెంట్ ప్రొసీడింగ్ ను ఆపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పాత శివాలయం నిర్మాణానికి వెంటనే 5ఎకురాల భూమిని కేటాయించి ప్రొసీడింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను అడగడం జరిగింది. ఈ జిల్లా కార్మిక విభాగ కన్వీనర్ కారం రవి ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముత్తునూరి హరీష్, దళిత మోర్చా ఎర్రోళ్ల ప్రదీప్,బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల హరి ప్రసాద్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు ఏడ్ల శ్రావణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే కల్పించాలి

### -మోతె రాజిరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ నాయకులు




రాజన్న సిరిసిల్ల, జిల్లా 10 (వాయిస్ టుడే) ఈరోజు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని సిరిసిల్ల కలెక్టరేట్ సముదాయంలో డిఇఓ రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకుండా బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థుల బలిదానలతోపైన ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంన్నీ బ్రమల తెలంగాణ రాష్ట్రంగా మారింది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్ట తీసుకురావాలి. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందక ఎలా చదువుకోవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడు ఉపాధ్యాయులు లేక బోధన నెమ్మదిగా సాగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. ప్రభుత్వం కానీ ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ పాఠశాల విద్య పట్ల భరోసా కల్పించలేకపోయారు. పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయి. కొన్ని జిల్లాలోని పాఠశాలల్లో వర్షానికి నీరు కారుతూ ఉండడంతో విద్యార్థులు వరండాల్లో చదువుకోవాల్సిన దుస్థితి. అంతే కాకుండా తాగడానికి శుద్ధైన మంచినీరు లేదు,పాఠశాలలో సిబ్బంది కొరత,సరిపడ తరగతి గదులు లేవు,ఉన్న గదులు కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. బాలబాలికలకు సరైనా వసతిగల మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఉంది. ఇలాంటి ఇంకా ఎన్నో సమస్యల వల్ల పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. గత సంవత్సరం కాలంగా మన ఊరు మన బడి అంటు విద్యాలయాలు అంగట్లో గొంగడిగా చేస్తున్నా ప్రజా ప్రతినిధులు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు లేకపోవటం,త్రాగు నీరు,మరుగుదొడ్లు,చుట్టూ ప్రహరీ గోడలు లేకపోవటం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శిథిలా వ్యవస్థలో తరగతి గదులు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం "మన ఊరు-మన బడి" కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభత్వాన్ని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ నుండి కోరుచున్నాము లేని పక్షంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమం ఉద్రిత్తం చేస్తాం అని కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

**డిమాడ్స్:** ప్రభుత్వం ప్రకటించిన "మన ఊరు మన బడి" కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి మౌళిక సదుపాయాలు కల్పించాలని. పాఠశాల విద్యాలో ఖాళీగా ఉన్న టీచింగ్, యం.ఇ.వో., డి.ఇ.వో. పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి. సర్కారు బడులను సత్వరమే పుస్తకాలు మరియు దుస్తులు అందించాలి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్ట తీసుకురావాలి. పుస్తకాలు, యూనిఫామ్స్ సకాలంలో పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్యాగ ప్రశాంత్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పథకాలకు ప్రజల నుండి మంచి ఆదరణ

### 49 డివిజన్ బోయవాడలో గడప గడపకు కాంగ్రెస్

కరీంనగర్ టౌన్,జూలై : 10( వాయిస్ టుడే): కాంగ్రెస్ పథకాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలే చెబుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా 49 డివిజన్ బోయవాడలో ఇంటిటికి తిరుగుచూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి బ్రతుకు భారమైపోయిందని కాంగ్రెస్ పథకాలు భాగున్నాయాయని కాంగ్రెస్ హాయంలోనే సామాన్యుడు సంతోషంగా ఉంటాడని ప్రజలు అంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజ్జ రవికుమార్, నాగుల సతీష్,దన్న సింగ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,లింగంపల్లి బాబు,గడ్డం విలాస్ రెడ్డి,దండి రవీందర్,మెతుకు కాంతయ్య,బత్తినీ చంద్రయ్య, మ్యాకల నర్సయ్య, ముక్క భాస్కర్,షబానా మహమ్మద్,ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,షేక్ శేహెన్శ,కూన దామోదర్, సలిమోద్దిన్,జీడీ రమేష్,కీర్తి కుమార్,రాజ్ కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నెల్లి నరేష్,సయ్యద్ ఖలీల్, నదీమ్, అజ్మత్, గంగుల దిలీప్,హనీఫ్, కమల్ పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం




కామారెడ్డి జిల్లా జులై 10(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కామారెడ్డి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ గోనె శ్రీనివాస్ ను నియమించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇలియాస్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



కామారెడ్డి జిల్లా:జూలై 10(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్ సమక్షంలో కామారెడ్డి పట్టణంలోని 4వ మరియు 20వ వార్డుల నుండి దాదాపు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు షబ్బీర్ అలీ గెలుపు కోసం కామారెడ్డి అభివృద్ధి కోసం యువత ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇలియాస్ కోరారు.

## సహకార సంఘం ఆర్థికాభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం అవసరం

### కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్

రఘునాథపల్లి,జులై 10, (వాయిస్ టుడే) రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రయోజనాలను రైతులందరికి అందించడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్యమని కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్ జీ అన్నారు.మండలం లోని కంచనపల్లి పిఏసీఎస్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన సోసైటీ మహాజన సభకు సుమారు 350 మంది రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ చీమలపాటి రవిందర్ జీ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే పలు ప్రయోజనాలను రైతులకు అందిస్తున్నామని,అందులో భాగంగానే సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండ చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే రైతులకు సబ్సిడిపై విత్తనాలతో పాటు ఎరువులను అందింస్తున్నామని అయన తెలిపారు.రైతు ప్రయోజనాలే లక్ష్యంగా అంకిత భావంతో కృషి చేస్తున్న సహకార సంఘం ఆర్థికాభివృద్ధిలో రైతులందరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు మహాజన సభ జరుగుతుండగా ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు డైరెక్టర్లు ముందుగా కార్యవర్గ సమావేశం నిర్వహించకుండా మహాజన సభ నిర్వహించడంతో వారు సభను వాక్ అవుట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్, సిఈవో వంగ శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మ, సోసైటీ డైరెక్టర్లు జిట్టే వీరస్వామి. ఏలియా, దామోదర్ రెడ్డి, సౌందర్య, రవి, విజయ, గొరిగె వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నివారించండి: పట్టణ ప్రజలు



హుజుర్ నగర్ జులై 10 (వాయిస్ టుడే):హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ ,గోదాం బజారు, పశువుల వైద్య శాల ,లింగగిరి రోడ్ లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.ఎవరి మీద దాడి చేస్తాయో అర్ధం కాని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ,విద్యార్థులు కుక్కల ను కుక్కల అరుపులను చూసి భయపడుతున్నారు. బయటకు రావాలంటే జంకుతున్నారు.కుక్కల బెడద ను నివారించటానికి మున్సిపాలిటీ అధికారులుఎలాంటి చర్యలు తీసుకోవటం లేదనీ స్థానికులు ఆరోపిస్తున్నారు..స్కూల్ కు వెళ్లే పిల్లలు కూడళ్లలో నిలబడటానికి వణుకుతున్నారు.బస్సులు ఎక్కేవరకు తల్లిదండ్రులు పక్కన ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీ అధికారులు,పాలకులు దృష్టి సారించి కుక్కల బెడద ను నివారించక పోతే పిల్లలను పీక్కొనితినటం ఖాయం అని పట్టణ ప్రజలు వాపోతున్నారు .

# ట్రేడింగ్ పేరుతో మాయాజాలం...

### పోలీసులకు పిర్యాదు చేసిన బాధితులు



కామారెడ్డి జిల్లా:జులై 10(వాయిస్ టుడే ప్రతినిధి) ట్రేడింగ్ పేరుతో డబ్బులు వసూలు చేసి ఓ యువకుడు పారిపోయాడు. ఆ యువకుడి రూమ్ లో ఉండే మరో ఇద్దరు యువకులను పారిపోయిన యువకుడి ఆచూకీ చెప్పాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులను ముగ్గురు వ్యక్తులు మూడు రోజుల క్రితం హైదరాబాదులో కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురి చేశారు. చివరకు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు సమీపంలో దాబా వద్ద కిడ్నాప్ చేసిన యువకులను వదిలివేసి వెళ్లిపోయారు. వెంటనే ఆ యువకులు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లుక్మాన్ అనే యువకుడు హైదరాబాదులోని అత్తాపూర్ లో నివాసం ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ ఉన్నాడు. అలాగే లుక్మాన్ తో మరో ఇద్దరు స్నేహితులైన కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ జావిద్, సుమేర్ లు సైతం ఒకే రూమ్ లో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ ఉన్నారు. లుక్మాన్ గత నెల 20వ తేదీన ట్రేడింగ్ పేరుతో కొంతమంది వద్ద డబ్బులు వసూలు చేసుకుని పారిపోయాడు గత నెల 25వ తేదీన లుక్మాన్ జావిద్ కు ఫోన్ చేసి ముంబైలో ఉన్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని సయ్యద్ జావిద్ గుడిమల్కాపూర్ పోలీస్ లకు సమాచారం ఇచ్చాడు. అలాగే లుక్మాన్ తండ్రి కి సైతం సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అవేజు, అమీర్, షా నవాజులు హైదరాబాదులో ఉంటున్న సయ్యద్ జావిద్ తో పాటు మరో స్నేహితుడైన సుమేర్ లను శుక్రవారం సాయంత్రం కిడ్నాప్ చేసి కామారెడ్డికి తీసుకువచ్చారు. లుక్మాన్ ఎక్కడ ఉన్నాడు విషయాన్ని మాకు చెప్పకుండా పోలీసులకు, అతని తండ్రికి ఎందుకు చెప్పారంటూ సయ్యద్ జావిద్, సుమేర్లను తీవ్రంగా చితకబాతు వేధించారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం పొందుర్తి గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ లో సయ్యద్ జావిద్, సుమేర్ లను ఉంచి లుక్మాన్ ఎక్కడున్నాడు అంటూ తీవ్రంగా వేధించారు. రెండు రోజులపాటు సయ్యద్ జావీద్, సుమీర్లను వేధించిన కామారెడ్డి జిల్లా కేంద్ర చెందిన ముగ్గురు ఆదివారం సాయంత్రం సయ్యద్ జావిద్, సుమేర్ లను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్లో గల ఓ దాబా వద్ద వదిలేసి పారిపోయారు. ఇది గమనించిన సయ్యద్ జావిద్ బంధువులకు కిడ్నాప్ చేసిన అవేజు, అమీర్, షా నవాజుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం సయ్యద్ జావిద్, సుమేర్ లు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.




## చెక్ డ్యామ్ నిర్మాణ పనులు వేగిరం చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, జులై 10 (వాయిస్ టుడే) జిల్లాలోని మానేరు, మూలవాగుపై నిర్మాణంలో ఉన్న అన్ని చెక్ డ్యామ్ పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో మానేరు వాగుపైన అప్పర్ మానేరు, మిడ్ మానేరు మధ్య 11, మూలవాగు పై 13 చెక్ డ్యామ్ లను మొత్తం 24 చెక్ డ్యామ్ లను 155 కోట్ల రూపాయలతో చేపట్టారు. మానేరుపై చేపట్టిన చెక్ డాం నిర్మాణ పనులను ఇరిగేషన్, ఇంజనీర్ లు పర్యవేక్షిస్తుండగా మూలవాగుపై చేపట్టిన చెక్ డ్యామ్ పనులను ప్యాకేజీ-9 ఇంజనీర్ లు పర్యవేక్షిస్తున్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వీటి నిర్మాణ పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రెండు విభాగాల కార్యనిర్వహక , ఉప ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ లతో సమీక్షించారు. మూల వాగు పై చేపట్టిన 13 చెక్ డాములకు గాను 9 పూర్తయ్యాయని ప్యాకేజీ-9 కార్యనిర్వహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు తెలిపారు.మానేరు పై చేపట్టిన 11 చెక్ డ్యాం లలో 3 పూర్తయ్యాయని ఇరిగేషన్ కార్యనిర్వాక ఇంజనీర్ అమరేందర్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు తెలిపారు.మూల వాగు పై పెండింగ్లో ఉన్న 2 చెక్ డ్యాములను ఈ నెలాఖరులోగా, మిగతా 2 చెక్ డ్యామ్లను అక్టోబర్ నెలలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్యాకేజీ-9 కార్యనిర్వహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి నీ అదేశించారు.మానేరు పై ప్రగతిలో ఉన్న 8 చెక్ డ్యామ్ నిర్మాణ పనులను వేగిరం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ ఇంజనీర్ లను జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.

## కళాశాలల కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి



కామారెడ్డి జిల్లా జులై 10(వాయిస్ టుడే ప్రతినిధి) బీబీపేట మండల కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన మాట కను గుణంగా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువకులు నాయకులు విద్యార్థులు మాజీమంత్రి షబ్బీర్ అలీ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఈరోజు బిబిపేట మండలనికి చెందిన విద్యార్థి నాయకులు మరియు విద్యార్థులు నా వద్దకు వచ్చి గతంలో బివిపేట మండలానికి చెందిన కోనాపూర్ గ్రామానికి విచ్చేసి న సందర్భంగా మంత్రి కేటీఆర్ మరియు సబిత ఇంద్రారెడ్డి బిబిపెట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు నేటి వరకు కూడా అది నెరవేరలేదు. మళ్లీ వారం లోపు కోనాపూర్ గ్రామానికి విచ్చేస్తున్న మంత్రులకు మనవి మీరు బిబీ పేట మండలానికి కాలేజీ ప్రకటించిన తర్వాతనే మళ్లీ మండలానికి రావాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి కేసీఆర్ కేటీఆర్ కి బహిరంగ సభలో రావడం వాగ్దానాలు చేయడం ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోవడం అలవాటే అని అన్నారు. మేమైతే ఈసారి వదిలేది లేదు దోమకొండ మండల కేంద్రానికి డిగ్రీ కాలేజీ ఇస్తానని వాగ్దానం చేసి మరిచిపోయారు 100 రోజులు ధర్నా చేసిన వారికి చీమకుట్టినట్టు కూడా కాలేదు. కెసిఆర్ కేటీఆర్‌కి వినతి చేస్తున్నాం. మీరు ఇక్కడికి వచ్చే కంటే ముందే ఈ రెండు కాలేజీల గురించి మరియు దోమకొండకు వంద పడకల ఆసుపత్రి గురించి ప్రకటన చేసే రావాలి. లేకపోతే దోమకొండ బీబీపేట మండల ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజా ఉద్యమం మరియు ధర్నాలు చేపడతాం అన్నారు.

## ఉద్యోగుల జీతాలు ఇప్పించాలని వినతి



కరీంనగర్ జూలై 10(వాయిస్ టుడే )తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల జీతాలు ఇప్పించాలని కోరుతూ యూనియన్ నాయకులు డీఈ రాజం కరీంనగర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంజనీర్లకు, ఓ అండ్ ప్రొవిజన్ ఉద్యోగుల యొక్క జూన్ నెలకు సంబంధించిన జీతాలు, జూలై 10వ తేదీ వచ్చినప్పటికీ బ్యాంకులో జమ కాలేదని తెలిపారు. జూన్ నెల జీతం ఇవ్వాలని లేకపోతే టీఎస్ యూఈఈయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డివిజన్ కమిటీ డివిజన్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ తిరుపతి, జిల్లా ప్రెసిడెంట్ స్వామి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీకాంత్, మల్లయ్య, రామచంద్రనాయక్, నరేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాళ్ళకల్‌లో గడపగడపకు ఆత్మగౌరవ ప్రాచర యాత్ర

మెదక్ మనోహరాబాద్, జూలై 10 వాయిస్ టుడే న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాల్లకల్ లో గడపగడపకు ఆత్మగౌరవ యాత్రను ప్రారంభించారు. ముందుగా జాతీయ రహదారి పైన భారీ సంఖ్యతో ర్యాలీగా వెళ్లడం జరిగింది. అనంతరం కాళ్ళకల్ గ్రామంలోని గడపగడపకు వెళ్లి ఆత్మ గౌరవ యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు వెనుకబడే ఉన్నారని గజ్వేల్ లో గెలిచిన కేసీఆర్ విజయోత్సవ సభను ఏర్పాటు చేసి ఆ సభలో అనేక ప్రగల్బాలు పలికారని అవి నేటికి నెరవేరలేదని డబుల్ బెడ్ రూమ్ నిర్మాణలు చేపట్టి నిర్మించిన ఇండ్లను సరైన పేదలకు పంచలేదని దీనిని పేదలు గమనించారని వారి సందర్భంగా పేర్కొంటూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అధికారం వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలందరికీ 500లకు సిలిండర్, పేదోడి ఇంటి కలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి నెరవేరుస్తామని, యువతి యువకులకు ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైతులకు 2 లక్షల రుణమాఫీ ఇస్తామని వృద్ధులకు 4000 రూపాయల పింఛను ఇస్తామని వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు నాగరాజు గౌడ్, నేత మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పల్లెర్ల రవీంద్ర గుప్తా, బజారు విశ్వరాజ్, కళ్లకల్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, తూప్రాన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



కోదాడ/నడిగూడెం ,జులై 10(వాయిస్ టుడే) నడిగూడెం మండల కేంద్రంలో సోమవారం నడిగూడెం పల్లె దవాఖానను జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు రిపోర్టులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు పల్లె దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ గ్రామస్థాయిలో పల్లె దవాఖాన వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు, ఇప్పటికే జిల్లాలో 122 మంది గ్రామాలలో పనిచేస్తున్నట్లు తెలియజేశారు. పల్లె దవాఖాన వైద్యులు ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ లక్ష్మీప్రసన్న, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, మహేశ్వరి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్



రాజన్న సిరిసిల్ల, జులై 10, (వాయిస్ టుడే) వృద్ధ మహిళాలే లక్ష్యంగా వారి ఆలోచన విధానాలను పక్కదో పట్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్,రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం,8 తులాల వెండి స్వాదినం,ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సి.ఐ ఉపేందర్.ముస్తాబాద్ బస్ స్టాండ్ వద్ద సోమవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో వహనాల తనిఖీ చేయుచుండగా అనుమానాస్పదంగా కనిపించిన గంభీరావు పేట గ్రామానికి చెందిన పాటి సునీత, అను నామేను పట్టుకొని విచారించగా తను గంభీరావు పేట గ్రామ నివాసి అని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాను అని తెలిపి తాను ఈ సారి పంటలు బాగా పండకపోవటం వలన ఇల్లు గడవటం కష్టం అయిందని దానితో పాటుగా తాను కొన్న ట్రాక్టర్ లోన్ ఇన్స్టాల్ మెంట్ కట్టడం కష్టం అవుతుదని ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని వృద్ధ మహిళల వద్ద నుండి సులువుగా దొంగతనాలు చేయవచ్చు అనుకోని ఒంటరిగా ఉన్న వృద్ధుల వద్దకు వెళ్లి వారికి మాయ మాటలు చెప్పి తన వెంట తెచ్చుకున్న కల్లును తాగించి వారిని పడుకోమ్మని చెప్పి వారు పడుకున్నాక వారి మేలలలోని బంగారు ఆభరణాలను దొంగతనం చేస్తున్నది.

నామాపూర్ గ్రామానికి చెందిన జంగిటి బాలవ్వ నాగయ్యా అనునామే వద్దకు వెళ్లి ఆమెకు కళ్ళు తాగించి ఆమె మేడలో నుండి బంగారు గుండ్లు, పడిగెలు, వెండి గాజులు ఎత్తుక వెళ్లడం. పోత్గల్ గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సవ్వ అనునామే ఫించన్ పైసల కోసం ముస్తాబాద్ బ్యాంక్ కి రాగా ఆమెకు మాయ మాటలు చెప్పి ఆమెకు కాళ్ళు తాగించి ఆమెను చేపల మార్కెట్, ముస్తాబాద్ కు తీసుకువెళ్ళి పడుకోబెట్టి బంగారు చైన్ ను ఆమె మేడలో నుండి ఎత్తుకు వెళ్లడం జరిగింది.ఈ రెండు కేసులలో పాటి సునీత ను ముస్తాబద్ పోలీసులు ఈ రోజు ముస్తాబద్ మండలంలోని బస్టాండ్ వద్ద సుమారు 12 గంటల సమయంలో అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని సి.ఐ ఉపేందర్ వెల్లడించారు.ఈ రెండు కేసులల్లో కీలక పత్ర పోషించిన చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, కుమార్, దామోదర్, వెంకటేష్ లను సి .ఐ అభినందించారు.ప్రజలకి విజ్ఞప్తి అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తులు మీద పోలీస్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నేరాల నియంత్రణలో,నేరస్తులకు శిక్షలు పడటంలో సీసీ కెమెరాల పత్ర కీలకం అని ప్రతి ఒక్కరు గ్రామల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సి.ఐ కోరారు.ఈ సమావేశంలో ముస్తాబద్ ఎస్.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది, చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

కామారెడ్డి జిల్లా, జూలై 10 (వాయిస్ టుడే) బీబీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ ఆద్వర్యంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు వాడ్నాల ప్రవీణ్ 50 మంది యువకులతో కలిసి మాజీమంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరరు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా శుభ పరిణామం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని గ్రహించిన యువత సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు . ప్రజలను మోసం చేయడంలో బిజెపి, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయని అన్నారు. కెసిఆర్ గాలి మాటలు నమ్మే రోజులు పోయాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారు. బిజెపి బీఆర్ఎస్ ను బొంద పెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పనిసరిగ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఅర్ఎస్ ఓటమిని ముందే గ్రహించి చీకటి ఒప్పందం కుదుర్చుకొని బండి సంజయ్ ని తప్పించి కెసిఆర్ తోత్తు అయిన కిషన్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ముందే ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. జరుగుతున్న పరిణామాలు చూసి కెసిఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తాం, దోషులుగా తేలిన వారిని శిక్షిస్తాం అన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పాలన అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఆడబిడ్డలకు 500 కే వంట గ్యాస్ సిలిండర్, రైతులకు ఎకరాకు 15000 రూపాయలు, రైతులకు 12,000 పెట్టుబడి సాయం సంవత్సరానికి అందించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, బీడీ వర్కర్లకు, ఒంటరి మహిళలకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు ఏ బాధితులకు ఫైలేరియా, డయాసిస్ పేషెంట్లకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల ఉచిత చికిత్స లాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలను ప్రజలకు అందిస్తామని విటి గురించి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో తుజాల్పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్రగౌడ్, జనగామ సర్పంచ్ పాత రాజు, యువజన కాంగ్రెస్ నాయకుడు చందు, బీబీపేట్ యూత్ అధ్యక్షులు మహేష్, ఎంబరి విష్ణు, శ్రవణ్ గౌడ్, రాకేష్ రెడ్డి, పరకాల రవి, శ్రీకాంత్, సంతోష్ తతిదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాల కూల్చివేత



మేడ్చల్ మల్కాజిగిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) జులై 10. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే ఊరుకునేది లేదని కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ సర్కార్ భూముల్లో, ఎలాంటి నిర్మాణాలు చేసినా సహించేది లేదని అక్రమ లేఅవుట్లు వేస్తూ పేద ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న కబ్జాదాలను వదల బోమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సహాయకులు నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## జవహర్ నగర్ ప్రభుత్వ బడులకు మహర్దశ

మేడ్చల్ మల్కాజ్గిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) జులై 10. తెలంగాణ సర్కారు తోనే ప్రభుత్వ బడులకు మహర్దశ సంతరించుకుందని, మన ఊరు మనబడి తో బడులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నాయని మేయర్ మేకల కావ్య అన్నారు. డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీని వాసుతో, కలిసి సోమవారం కార్పొరేషన్ లోని జవహర్ నగర్ బాలాజీ నగర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణలో విద్య అందుతుందంటే ఈ ఘనత సీఎం కెసిఆర్ కు దక్కుతుందని పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటుతో విద్యార్థులు చదువుల్లో మరింత రాణిస్తున్నారని బి ఆర్ఎస్ ప్రభుత్వంతోనే విద్యార్థులు విదేశీ విద్యను పొందుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామచందర్, ప్రధానోపాధ్యాయుడు శేఖరయ్య, బి ఆర్ఎస్ నాయకుడు మతిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

### ఏఐటీయూసీ జిల్లా జనరల్ కదారి సునీల్ హెచ్చరిక

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జులై10(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు ప్రతి నెల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె కార్యక్రమం చేపట్టడం జరిగింది, అందులో భాగంగా సుల్తానాబాద్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె నిరసన దీక్ష కార్యక్రమాన్ని కదారి సునీల్ ప్రారంభించడం జరిగింది,అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొచ్చి వారికి కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా చూస్తాం అని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను పట్టించుకోకపోవడం విచిత్రంగా వింతగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



## 23 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

కోదాడ, జూలై 10 (వాయిస్ టుడే) పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో గల కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997-2000వ విద్యా సంవత్సరంలో బిఏ (హెచ్ఈపీ)డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు .23 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు .చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి అధ్యాపకులను ఘనంగా సన్మానించుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రంగారావు, రామారావు, రఘురామయ్య, వెంకటనారాయణ, శ్రీదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కు సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ అవార్డు




పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జులై10 (వాయిస్ టుడే) సుల్తానాబాద్ ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత పంతొమ్మిది సంవత్సరాలు గా చేస్తున్న సేవాకార్యక్రమాలకు గాను కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి హైదరాబాద్ నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో మదర్ ఇండియా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్ , తెలంగాణ చీఫ్ పి సునీత, బి జయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పచ్చుల సురేష్ బాబు చేతుల మీదుగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కు సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ అవార్డు రెండు వేల ఇరవై మూడు సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేశారు..



## ప్రజా ప్రతినిధులకు విన్నపం

కోదాడ/ నడిగూడెం, జులై 10(వాయిస్టుడే): మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీపీ ఆఫీసులో జరుగుతున్న జనరల్ బాడీ సమావేశం వద్దకు వెళ్లి నిరసన తెలుపుతూ ఎండిఓ, ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీ ఓ గార్లకి మెమోరాండం ఇవ్వటం జరిగింది. సమ్మె కు మద్దతు తెలుపుతూ సర్పంచులు, విలేకరులు మాట్లాడినారు.ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ , గ్రామపంచాయతీ వర్కర్ల మండల అధ్యక్షులు చెమట అంటే నాగరాజు, కార్యదర్శి వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో పుల్కల్ గ్రామపంచాయతీ

**గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య లోపం**

**పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం**

**రాజకీయ అహంకారమే దీనికి నిదర్శనం**

**4,5,వ వాడును పూర్తిగా మర్చిపోయాడు వాళ్ల కులస్తులు ఉంటేనే అభివృద్ధి**



పుల్కల్: మండల కేంద్రమైన పుల్కల్ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ప్రయోజనాల కోసం అట్టి నిధులను దుర్వినియోగం చేస్తూ గ్రామ అభివృద్ధి పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పలువురు ఆరోపిస్తున్నారు గ్రామంలో మహిళలు ఎన్నిసార్లు నీళ్ల సమస్య ఉంది అని చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే ఇబ్బందుల పడుతున్న గ్రామ ప్రజలు ఇట్టి విషయాన్ని పలుమార్లు గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప తమ గ్రామ అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో మురికి కాలువలు సిసి రోడ్లు విద్యుత్ దీపాలు మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రతి గ్రామానికి కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ పుల్కల్ గ్రామ మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం విశేషం గ్రామ అభివృద్ధిపై ఎవరైనా గ్రామ సర్పంచును ప్రశ్నిస్తే మీరు నాకు ఓటు వేయలేదు నేను బిజెపి పార్టీ నుంచి గెలిచి సర్పంచ్ అయ్యాను అని కరాకండిగా చెప్పడం దురదృష్టకరం ఇలాంటి సర్పంచ్ ఉన్నన్ని రోజులు పుల్కల్ గ్రామం అభివృద్ధి చెందదని పలువురు ఆరోపిస్తున్నారు ఇలాంటి గ్రామ అభివృద్ధిని నిర్లక్ష్యం పాల్పడుతున్న పుల్కల్ గ్రామ సర్పంచ్ పై సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని నిర్లక్ష్యానికి పాల్పడుతున్న సర్పంచ్ పై షోకాస్ నోటీసులు జారీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి ఏమో కానీ అవినీతితో గ్రామానికి వచ్చే నిధులు పక్కదోవ పట్టించడం ఖాయమని గ్రామస్తులు వేడుకున్నారు ఇప్పుడున్న సర్పంచ్ కు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా తీరు మార్చుకుంటే మంచిది లేకపోతే గ్రామస్తులంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామ సులు తెలిపారు మా సర్పంచ్ను పనిచేసే విధంగా మార్చండి సారు అని గ్రామంలో చాలామంది మహిళలు గ్రామస్తులు కోరుతున్నారు.



## గ్రామ పంచాయతీకి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్ పి)

కామారెడ్డి ప్రతినిధి, జులై 10 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పనిచేయు కార్మికులు తమ నాయమ్తైన డిమాండ్స్ పరిష్కారం క్తై గత 5రోజులకు ప్తైగా సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు బహుజన లెఫ్ట్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం బీబీపేట మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరం ను బహుజన లెఫ్ట్ పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు,శాగ రాములు, యస్, బాబు,కృష్ణ తదితరులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం బీబీ పేట్ మండలం గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

### -వామపక్ష విద్యార్థి సంఘాలు




కరీంనగర్ జూలై 10(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యారంగాన్ని విస్మరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 12న నిర్వహించే పాఠశాలల, జూనియర్ కళాశాలల బంద్ ని విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తెలంగాణ చౌక్ లో వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని, ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..విద్యా రంగం పట్ల ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్ విజయవంతానికి విద్యార్థులు, తల్లితండ్రులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, పీడీఎస్ యూ అధ్యక్షులు రత్నం రమేష్, రాణా ప్రతాప్, కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాపు వెంకటేష్, ఏఐఎస్బీ రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

**భారతీయ విద్యార్థి మోర్చ BVM**

**భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ పిలుపు**




కామారెడ్డి జిల్లా, జూలై 10 (వాయిస్ టుడే) ఈనెల 12న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని స్థానిక కార్యాలయంలో భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ విద్యాసంస్థల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు రాకపోవడం యూనిఫామ్ రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన ఉద్యోగాలు మనకే, మన సంపద మనకే అన్న కేసీఆర్ ఈ రోజు ఆంధ్ర పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలను తెలంగాణ నుంచి తన్ని తరుముతామని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు వాళ్ళు చెప్పిందే వింటూ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకొస్తున్నారన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా తిరుపతిరావు కమిటీని బహిర్గతం చేయకుండా, కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన బిల్లులు రాక విద్యార్థులు పస్తులు ఉండాల్సివస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గురుకులు, కేజీవీబీలు అద్దె భవనం నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కేజీ టు పీజీ నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పిన మాట అమలు చేయకుండా ప్రవేట్ యూనివర్సిటీలను బిల్లును తీసుకొచ్చి అనుమతి రాకుండా అడ్మిషన్ తీసుకొని విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు.గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పైతరగతులకుకు వెళ్లాల్సిన విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యాలు సర్టిఫికెట్ ఇవ్వకుండా దూరమవుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. కెసిఆర్ విద్యార్థి వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 12 జరగబోయే బందును విజయవంతం చేయాలని కోరుతున్నాము అన్నారు. పెండింగ్లో ఉన్న ఐదువేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, జూనియర్ డిగ్రీ కళాశాల మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలి. మన ఊరు మనబడి కార్యక్రమం ప్రతి స్కూలుకు వర్తింపజేయాలి, విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టలను బలోపేతం చేయాలి, గురుకుల కళాశాలలకు సొంత భవనాలను నిర్మించాలి. ప్రైవేటు యూనివర్సిటీ బిల్లను వెంటనే రద్దు చేయాలి, లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యశ్వంత్, బులెట్, ఉపాధ్యక్షులు ఆర్బాస్ ఖాన్, కార్యదర్శి రాజు, రాహుల్, సాయి మనోజ్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 11 జూలై 2023

# గంభీరావుపేట రహదారి విస్తరణకు 30 కోట్లు మంజూరు

**సోషల్ మీడియా ద్వారా కేటీఆర్‌కు వెల్లువెత్తుతున్న అభినందనలు**

**గంభీరావుపేట మరింత అభివృద్ధి పథకంలోకి సర్పంచ్ శ్రీధర్ పంతులు**



**గంభీరావుపేట జూలై 10 , (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలో గల పెద్దమ్మ స్టేజి నుండి లింగన్నపేట వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం ముప్పై కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు సోమవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై గంభీరావుపేట మేజర్ గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు కృషి వల్ల పెద్దమ్మ స్టేజి నుండి లింగన్నపేట గ్రామం వరకు నాలుగు వరసల రోడ్డు కోసం ముప్పై కోట్ల రూపాయలు మంజూరు చేయటం పట్ల గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు . దీనివల్ల గంభీరావుపేట మండలానికి రాకపోకలు సాగించడానికి మరింత సులువు అవుతుందని ప్రజలు సోషల్ మీడియా ద్వారా మంత్రి కేటీఆర్ కు అభినందనలు తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని,అందరి సహాయ సహకారాలతో గంభీరావుపేట మరింత అభివృద్ధి పథంలోకి దూసుకు వెళుంది మరియు ముందడుగు వేయనుందని కటకం శ్రీధర్ పంతులు అన్నారు. రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం నిధుల మంజూరు విషయంలో చొరవ చూపిన రాష్ట్ర మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా సర్వేశ్వరరావు ప్రమాణ స్వీకారం

**అశ్వాపురం, జూలై 10.(వాయిస్ టుడే న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం2023-2024 సంవత్సర లయన్స్ క్లబ్ 6వ నూతన ప్రెసిడెంట్ గా సాయి మెటల్స్ అధినేత సర్వేశ్వరరావు, సెక్రటరీగా బుక్యా దేవేందర్, కోశాధికారి గా ఒర్రే వీరభద్రరావు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెవీ వాటర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కె.వి తాలే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టలేషన్ ఆఫీసర్ ధార కృష్ణారావు , ఇండక్షన్ ఆఫీసర్ అమృతవల్లి కోటేశ్వరరావు, సుంకరి సురేందర్, రాజయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు గాదె కేశవరెడ్డి, కమటం నరేశ్, మంతెన రత్నాకర్, సజ్జ శ్రీను,సింగం శ్రీదర్,కిలారు కొండలరావు, వర్మ, కొడాలి వెంటేశ్వరరావు, సాదిక్ పాషా, అవుల సతీష్, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 12న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి దుబ్బాక పట్టణంలోని SFI నాయకులు

**దుబ్బాక, జూలై 10, (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని జులై 12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని SFI జిల్లా ఉపాధ్యక్షుడు సాదిక్ కోరారు దుబ్బాక మండల కేంద్రంలో SFI AI PSU విద్యాసంస్థల పైన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా SFI జిల్లా ఉపాధ్యక్షులు సాదిక్ మాట్లాడుతూ KG TO PG గురుకుల పాఠశాలలు సొంత భావన నిర్మాణం ప్రభుత్వ పాఠశాలలో కలిగి ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలో కలిగి ఉన్న MEO పోస్టులను భర్తీ చేయాలన్నారు కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజు నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు పిలుపుపైన వెంటనే పరిష్కరించాలన్నారు సంస్థల్లో పేరుకుపోయిన ఉద్దేశంతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని IK విద్య జులై 12 రాష్ట్రవ్యాప్తంగా సంస్థకు విద్యార్థులు తల్లిదండ్రులు సకరించి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో AI PSU దుబ్బాక ఇన్చార్జి రవికుమార్ SFI నాయకులు స్వామి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట, జులై 10 ( వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మరియు లింగన్నపేటలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం అభిమానులు క్రియాశీల కార్యకర్తలు కేకే మహేందర్ రెడ్డి నాయకత్వం పట్ల ఆయన చేసిన చేస్తున్న కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్

**జగిత్యాల జిల్లా బ్యూరో జులై 10, (వాయిస్ టుడే):** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో పలు అభివృద్ది కార్యక్రమాలు భాగంగా 50 సైడ్ లైటింగ్ నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో రెండో విడత యూనిట్ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 45 లక్షల విలువగల 24 యూనిట్ గొర్రెలను సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్ పంపిణీ చేశారు. మండలంలోని దొంగతూర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 4 కోట్ల తో దొంగతూర్తి నుండి కుమ్మరి కుంట వరకు బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన, 40 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలో జరిగిన టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసినారు తదుపరి మండలంలోని రచ్చపల్లి, రామయ్య పల్లి, చింతలపల్లి గ్రామాల్లో దాదాపు ఒక కోటి 30 లక్షల అభివృద్ధి పనులు సిసి రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ కుల సంఘ భవనాలు గ్రామ పంచాయతీ భవనాలు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసినారు.

## ఐకమత్యంతో పోరాటం చేస్తు ప్రభుత్వాల మెడలు వంచి ఇండ్ల జాగలు సాధించుకోవాలి

**సుభాషిణి హలీ పొలిటికల్ బ్యూరో సభ్యురాలు**

**వరంగల్, వాయిస్ టుడే:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జక్కలోద్దిలో పేదలు వేసుకున్న ఇండ్లను సిపిఎం పొలిటికల్ బ్యూరో సభ్యురాలు సుభాషిణిహాలీ సందర్శించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 9 సంవత్సరాలనుండి పేదవాళ్ళకి ఇండ్లు కట్టినవ్వలేక పోయారు అని అన్నారు దేశ ప్రధానమంత్రి దేశం లో పేదలందరికి ఇండ్లు కట్టిస్తాం అన్నారు కాని మాటలకే పరిమితం ఐపోయారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డబల్ బేడ్ రూమ్ అందరికి కట్టిస్తాం అన్నారు కాని కట్టింది లేదు సచ్చింది లేదు అని అన్నారు అందుకే తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ప్రజలందరూ చూసి చూసి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు ఎవ్వరు ఆదర్యాపడకూడదు మీకు మీ పక్షాన ఎర్రజెండా సిపిఎం పార్టీ ఉంటుంది అందరు ఐకమత్యంతో వుంటూ పోరాటం చేస్తూ పట్టాలు వచ్చేవరకు పోరాడుతు మన హక్కులని సాధించుకోవాలి అన్నారు దేశంలోనే జక్కాలోద్ది భూపోరాటం అన్ని గుడిసె సెంటర్ లకి ఆదర్శం అని కొనియాడారు మహిళలు పెద్దేతున్న మీ పోరాటంలో పాల్గొన్నారు అని విన్నాను చాలా సంతోషం అనిపించింది అని కొనియాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి మన హక్కులు సాధించుకోవాలే తప్ప మనం చేతులు కట్టుకొని కూర్చుంటే మనకి ప్రభుత్వం ఏమి చెయ్యదు అని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్ సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కాలోద్ది భూపోరట రాతశారది మాలోతు సాగర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి ఉపాధ్యక్షులు రామ సందీప్ సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదేలు సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు శాఖ కార్యదర్శులు బక్కి శివ కొత్తూరి అనిల్ రాజు కోటన్న షరీఫ్ శ్యామ్ పూర్ణచేందర్ రఘుపతి కోట విజయ కుమార్ ఉపేందర్ సీఐటీయూఆటో యూనియన్ అధ్యక్షులు అనీల్ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనీల్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, జూలై 10 (వాయిస్ టుడే):** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ %ఉ% డివిజన్ ముఖ్య నాయకులు మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా టీం సభ్యులతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ.. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు. దారిద్ర్య రేఖువకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం.విద్యార్థులకు ఫీజ్ రీ ఇమ్బర్స్మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ రోజు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం. సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళ్ళు దాటినా వారికీ కొత్త పెన్షన్లు ఇస్తానని చెప్పినారు ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. అర్హత ఉన్న వారికి కూడా వృద్దాప్య పెన్షన్లు వికలాంగుల పెన్షన్ లు రావడం లేదు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎం.ఎల్.ఆ గా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినా ఈ టి.ఆర్.ఎస్. ఎం.ఎల్.ఏ లు, మంత్రులు సి.ఎం. ను అభివృద్ధి నిధుల గురించి అడిగే ధైర్యం లేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదు, ప్రజా సంక్షేమం మరిచిన ప్రభుత్వం. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది. ఇప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేస్తున్నారో ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలి. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కే.సి.ఆర్ ను గద్దె దించే సమయం ఆసన్నమయింది. కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలి. ఎన్నికలకు ఇంకా నాలుగు ఐదు మాసాల సమయం ఉన్నందున కార్యకర్తలందరూ ఇప్పడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది బూత్ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు త్వరిత గతిన పూర్తి చేసి ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులూ కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పో రేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా %చీూఖ×% అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, దొంతి సుదర్శన్ రెడ్డి, పులి రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తీక్, %ూా×ఖఔజుజ% అధ్యక్షురాలు గుంటి స్వప్న, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, నాయకులు నాగపురి లలిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, మహమ్మద్ సమద్, ఇప్పా శ్రీకాంత్, కనుకుంట్ల కృష్ణ, బండారి మురళి, వెల్దండి రమేష్, ప్రశాంత్, మాడిశెట్టి సతీష్, మంద రాకేశ్, జి శివ ప్రసాద్, కొంటె సుకన్య, మాడిశెట్టి రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు డి ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

**చేవెళ్ల, జూలై 10 (వాయిస్ టుడే):** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం రెండు బైకులు ఢీకొని ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తంగడపల్లి గ్రామానికి చెందిన దేవయ్య (45) పని నిమిత్తం కొత్తపల్లి గ్రామానికి బైక్ పై వచ్చాడు. బైక్ పై ఇంటికి తిరుగు ప్రయాణంలో ఎదురుగా వస్తున్న కొండగల్ గ్రామానికి చెందిన మల్లేష్ బైకు ఢీ కొని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లేష్ కు తీవ్ర గాయాలు కాగా.. దేవయ్యను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు తరలించారు. దేవయ్యకు ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## శంకర్పల్లి పట్టణంలో జాతీయ విద్యార్థి దినోత్సవం..

**చేవెళ్ల, జూలై 10(వాయిస్ టుడే):** విదేశీ భావజాలం కలిగిన దేశ వ్యతిరేకుల పట్ల విద్యార్థులను జాగృతం చేసి జాతీయవాదాన్ని నింపుతూ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఎంతో మంది స్ఫూర్తి దాయకంగా నిలిచిందని శంషాబాద్ ప్రాంతీయ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ అన్నారు.. శంకర్పల్లి పట్టణంలో నగర శాఖ కార్యదర్శి రాకేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత విద్యా పరిషత్ 75 సంవత్సరాలుగా ప్రతి విద్యార్థిని జాతీయవాద సిద్ధాంతం వైపు నడిపిస్తూ, దేశం కోసం పనిచేయాలని , విద్యార్థులకు దళితుల సమస్యలను పరిష్కరించడంలో విజయాలు సాధించిందన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల, జూలై 10(వాయిస్ టుడే):** మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి, కొత్త మెనూ సవరించడంతో తదితర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జూలై 10,11,12 మూడు రోజులపాటు టోకెన్ సమ్మె కు దిగారు. సోమవారం జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు సమ్మె చేస్తుండగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన సంఘీభావం తెలిపారు. ఈ సంధర్బంగా సులోచన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేలకు పైగా 25 వేల ప్రభుత్వ పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులకు పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని వెంటనే నిధులు పెంచి బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు గత ఏడాది (2022, మర్చి15 న ) వేతనాలు 2వేలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినజీఓ ఇవ్వడం జాప్యం చేసిందని విమర్శించారు.యూనియన్ ఏడాది కాలం పాటు మధ్యాహ్న భోజన కార్మికుల కోసం పోరాడిన ఫలితంగా 2023, ఫిబ్రవరి లో జిఓ విడుదల చేసిందని అయినను ఏరియర్స్ చెల్లించలేదని పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగారని చెప్పారు. జూలై 13 లోపు సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 14 తర్వాత ఏరోజునుండైనా కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని తెలుపుతూ సమ్మె నోటీస్ ఇచ్చారని సులోచన తెలియజేశారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయం సమస్యలను పరిష్కరించాలి

**బీసీ సంక్షేమ, యువజన, సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్ జూలై 10(వాయిస్ టుడే):** జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వసతులు లేక విద్యార్థులు నెల రోజులుగా ఇబ్బందులకు గురవుతున్నారని, సరైన సదుపాయాలు లేని పరిస్థితులను జిల్లా ఉన్నతాధికారులు వెంటనే గుర్తించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, నర్సింగోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సోమవారం కస్తూర్బా విద్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సంద బోయిన ప్రసాద్ యాదవ్, సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పయ్యావుల మహేష్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, ప్రవీణ్ కుమార్, మైనార్టీ సెల్ నాయకులు అమ్జాద్, మునావర్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టులో పడి యువకుడు మృతి..



**కామారెడ్డి జిల్లా, జులై10 (వాయిస్ టుడే ప్రతినిధి):** లిఫ్టులో పడి యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ కాలనీలో చోటుచేసుకుంది. సందీప్ ఎలక్ట్రానిక్ షాప్ యజమాని నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద అనుమానాస్పద స్థితిలో లిఫ్టులో పడి లింగంపల్లి దత్తాద్రి అనే వ్యక్తి మృతిచెందాడు. నూతనంగా నిర్మాణం చేపట్టిన భవనంలోని లిఫ్ట్ గదిలో దత్తాద్రి మృతదేహం లభించింది. అయితే ఇది హత్యనా, ఆత్మహత్యనా, ఏదయినా ఘర్షణ జరిగిందా.. అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కామారెడ్డి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

## దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపుమేరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం 12,689 మంది నమోదు

**జూన్ 29 నుండి జూలై 10 వరకు కొనసాగిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ నమోదు ప్రక్రియ**



దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జూలై 10, దుబ్బాక చరిత్రలో నే మొట్ట మొదటి సారీ అమలు త్వరలోనే స్లాబ్ బుకింగ్ ప్రారంభం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం నియోజకవర్గం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్పందన లభించింది. దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి పిలుపుమేరకు నియోజకవర్గంలోని యువతి యువకులు భారీ సంఖ్యలో నమోదు చేసుకున్నారు. ఈరోజు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. ఈరోజు వరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం గణనీయంగా 12,689 మంది నమోదు చేసుకోవడం విశ్లేషం. చరిత్రలో మొట్టమొదటిసారిగా దుబ్బాక నియోజకవర్గం లో ఈ అవకాశాన్ని కల్పించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారికి ఈ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పేదలందరికీ పట్టాలు అందించేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే నరేందర్



**హనుమకొండ, వాయిస్ టుడే:** జీవో 58, 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న గుడిసె వాసుల వెరిఫికేషన్ పూర్తవుతున్న సందర్భంలో సోమవారం కుడా కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ సమావేశం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న గుడిసెవాసుల పూర్తి నివేదిక తీసు కున్న ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలం కాకుండా చెరువు శిఖం, దేవాదాయ, తదితర భూముల వివరాలు తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్లి, కన్ఫర్మేషన్ చేయించి పేదలందరికీ పట్టాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## సర్పంచ్ మరి మల్లారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**అశ్వాపురం జులై 10 (వాయిస్ టుడే న్యూస్):** అశ్వాపురం మండలంలోని మొండి కుంట గ్రామ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారులు ,కార్యకర్తలు, మొండి కుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీరు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నీట్ విద్యార్థికి ఘన సన్మానం



**అశ్వాపురం, జులై 10:(వాయిస్ టుడే న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన కొర్లకుంట రాంబాబు సరిత దంపతుల కుమార్తె దీక్షితసాయి జాతీయ స్థాయిలో జరిగిన నీట్ 2023-24 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 772 వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఆమెను మండల కేంద్రంలోని దోసపాటి రంగారావు భారతి కళ్యాణ మంటపంలో 1986-1987 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో సోమవారం దీక్షితసాయిని, ఆమె తల్లదండ్రులను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఇద్దరు పిల్లలు మెడికల్ సీట్లు సాధించడం గొప్ప విశేషం అని, భవిష్యత్తులో కూడా వైద్యరంగంలో ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం దోసపాటి పిచ్చేశ్వరరావు, సూదిరెడ్డి గోపాలకృష్ణ రెడ్డి, మల్లాది శ్రీనివాసరావు, ఓరుగంటి రమేష్ బాబు, కొర్లకుంట చిన వెంకటేశ్వరరావు, తోటకూర వాణి, గడిపూడి పద్మ, కోటేశ్వరి, బెజ్జంకి బ్రహ్మచారి, నర్రా శ్రీనివాస్, గోవిందమ్మ, రాధిక, రాము, సులక్షణ తదితరులు పాల్గొన్నారు.